8న విద్యుత్ బీసీ ఉద్యోగుల మహాసభ



నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

ఈనెల 8న హైదరాబాద్ విశ్వేశ్వరయ్య భవనంలో నిర్వహించే విద్యుత్ బీసీ ఉద్యోగుల 19వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడెపాక కుమారస్వామి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్ కోరారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ఎంపీ ఈటల రాజేందర్ హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్రహ్మేంద్రరావు, చంద్రుడు, గంజి వెంకటేశ్వర్లు, వైవి. గిరి, రామ్‌చందర్, సీతారాములు, చంద్రశేఖర్, రామ్మూర్తి, సత్యనారాయణ, ఈశ్వర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

మంగళవారం | జనవరి 07, 2025 | www.navatelangana.com

తైక్వాండో పోటీల్లో గాంధీజీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - చండూరు



స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ప్రతిభకనబర్చిన వారిలో విద్యార్థులు ఎండీ.రేయాన్ బంగారు పతకం, ఎస్.మధుశ్రీ రజిత పతకం, బి. అనన్యకు కాంస్య పతకాలను సాధించి తమ సత్తా చాటారు. విజేతలకు చండూర్ ఎస్సై నార్సింగ్ వెంకన్న గౌడ్ శాలువాలు కప్పి, మెడల్స్ ను, సర్టిఫికేట్లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, గణేష్, కోచ్ రమేష్ పాల్గొన్నారు.



డిండి ఎత్తిపోతల పథకం
డీపీఆర్‌ను ఆమోదించడం సీపీఐ(ఎం) స్వాగతిస్తున్నది

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న డిండి ఎత్తి పోతల పథకం డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక దొడ్డికొమరయ్య భవనంలో ఆ పార్టీ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సమావేశం డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిండి ఎత్తి పోతల పథకం పూర్తయితే జిల్లాలో మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలు భూములు సస్య శ్యామలమవుతాయని అన్నారు. యుద్ధప్రాతిపదికన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణంలో మిగిలిన మంచినీటి సౌకర్యం, మూరుగు కాలువలు, శనిటేషన్, కరెంట్ ఇతర పనులకు నిధులు కేటాయించి పూర్తి చేసి అర్హులైన లబ్ది దారులకు పంపిణీ చేయాలన్నారు. ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వమే భూమి కొని స్థలాలు పంపిణీ చేయాలన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానలైన మహిళలకు 2500, వ్యవసాయ కార్మికులకు రూ.12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికీ రేషన్ కార్డులు పంపిణీ చేయాలన్నారు. రుణమాఫీ కానీ రైతులు ఎన్ని రోజులు ఆగాలని ప్రశ్నించారు. ధరణిని భూమాతగా మార్చిన సంవత్సరం దాటినా విధి విధానాలు రాలేదని అన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, కాలువలు పూర్తి చేయాలని కోరారు. పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, చిన్నపక లక్ష్మి నారాయణ, సయ్యద్ హాశం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మిర్యాలగూడ డివిజన్ మొదటి స్థానం

- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ డివిజన్ ప్రథమ స్థానంలో ఉందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తెలిపారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు 95 శాతం పూర్తి చేసి రాష్ట్రంలో నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నదన్నారు. మిర్యాలగూడ డివిజన్‌లో జరిగిన ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 1,50,000 దరఖాస్తులు వాటిని పూర్తి స్థాయిలో 99.5 శాతం విచారణ జరిపి ఆన్ లైన్ చేశారని తెలిపారు.ఆయన వెంట తహసీల్దార్ ఎస్ హరిబాబు ఉన్నారు.

రాష్ట్రంలో 35 వేల అంగన్వాడీ కేంద్రాల్లో...
ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్

- ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్రంలోని సుమారు 35 వేల అంగన్వాడీ కేంద్రాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రారంభించినట్టు రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రాంచంద్రన్ తెలిపారు. సోమవారం మిర్యాలగూడ వచ్చిన ఆమె విలేకర్లతో మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రీ స్కూల్ మెటీరియల్, యూనిఫాం దుస్తులు ఆయా అంగన్వాడీలకు అందించామని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకు అనుబంధంగా ఉన్న అంగన్వాడీలు ప్రభుత్వ భూములున్న చోట భవనాలను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద నిర్మించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆమె పట్టణంలోని విద్యానగర్ అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడిలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం, పాలు, గుడ్లు, అరటి పండ్లు, అమృతాహారం అందుతున్నాయా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రంలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, తహసీల్దార్ ఎస్.హరిబాబు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, మిర్యాలగూడ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత, అంగన్వాడి టీచర్ చిన్నమ్మ ఉన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ మండలం బాబాసాహెబ్ గూడెం అంగన్వాడీ కేంద్రంను మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనితా రామచంద్రన్, డీ డబ్ల్యు వో కృష్ణవేణి ఆకస్మిక తనిఖీ చేశారు.గర్భిణు, బాలింతలు, పిల్లల నమోదు,ఆహార నాణ్యత, పూర్వ ప్రాథమిక విద్య, పెరుగుదల పర్యవేక్షణ, అంగన్వాడీ కేంద్ర పరిసరాలను పర్యవేక్షించారు. ఆమె వెంట ఐసిడియస్ ప్రాజెక్ట్ నకిరేకల్ సీడీపీఓ ఆగా అస్ర అంజూమ్, మండల సూపర్వైజర్ సునీత ఉన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సత్వరమే నిర్మించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ- శాలిగౌరారం

ప్రభుత్వాల అసమర్థ వల్ల కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్‌లు ఏండ్ల తరబడి అసంపూర్తి గా ఉన్నాయని వెంటనే వాటిని పూర్తిగా నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కోరారు. సోమవారం మండలంలోని ఆకారం, అడ్లూర్ గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను వీరారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులురాలు కందాల ప్రమీల, మండల కార్యదర్శి చలకాని మల్లయ్యలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పూర్తిగా నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులను ఎంపిక చేసి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు మక్కా బుచ్చి రాములు, కల్లూరి లింగయ్య, సిరిపంగి అంజి ,గుండ్లపల్లి వెంకన్న ,బల్లెం వెంకన్న ,డెంకెల లింగయ్య ఎస్.కె ఇస్మాయిల్, గధపాటి అరవింద్ ,తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తున్న పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని సామాజిక సేవకులు పగడాల సైదులు యాదవ్ అన్నారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన నవతెలంగాణ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆయన మండల కేంద్రంలో హమాలీ కార్మికుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవతెలంగాణ దినపత్రిక ప్రజా సమస్యల వెలికితీతలో ముందంజలో ఉంటూ నిష్పక్షపాతంగా కథనాలు రాస్తుందని కొనియాడారు. ఈ ఏడాది కూడా మంచి కథనాలు రాసి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక మండల పాత్రికేయుడు ఎస్ కె ఇబ్రహీం ,హమాలీ కార్మికులు కొచ్చెర్ల కోటేష్ ,ఇరిగి గోపీ ,దేరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,ఇరిగి నాగయ్య ,చన్నబోయిన శ్రీ ను ,అనుముల నాగయ్య ,సైదులు ,దరావయ్ ఆము ,హేమ ,సేవా ,దండెం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన స్వగృహంలో గురుస్వామి సి.వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో సోమవారం అయ్యప్ప స్వామి 3వ మహా పడి పూజోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి మహాపడి పూజోత్సవం లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు స్వాములకు అల్పాహార ప్రసాదాలను వడ్డించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, సినీ నటుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

లాటరీలో ఎంపికైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- దీక్షలు ప్రారంభించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్గొండ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లాటరీ ద్వారా ఎంపిక చేసిన వారికి వెంటనే స్వాధీన పరచాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో పెద్ద గడియారం సెంటర్లో ఈ నెల 10 వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మొదటి రోజు సుధాకర్ రెడ్డి దీక్షలో కూర్చున్న వారికి పూలమాలవేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని నిర్మాణం చేపట్టి అర్హులైన పేదలకు ఇవ్వలేకపోయిందన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్నా నిరుపేదలకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. ముఖ్యంగా నల్లగొండ పట్టణంలో ఐదో వార్డ్ లో 552 ఇండ్లు రూ. 267 కోట్లతో నిర్మించారన్నారు. అంతఖర్చు చేసి నిర్మించిన ఇండ్లు పేద ప్రజలకు ఇవ్వకుండా నిరుపయోగంగా ఉండడం వల్ల మందు బాబులకు, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయన్నారు. 2023లో 48వ వార్డులలో లాటరీ పద్ధతుల్లో లబ్దిదారులు గుర్తించి ఇప్పటివరకు వాళ్లకు ఇండ్లు స్వాధీనం చేయకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,అధికారులు స్పందించి. వెంటనే వారికి ఈ నెల 26 తేదీవరకు స్వాధీనపరచాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ మాట్లాడుతూ లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్దిదారులందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 26 వరకు వారికి స్వాధీనం చేయకుంటే లబ్దిదారులను సమీకరించి వారితో గృహప్రవేశాలు చేయించడం కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాశం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, టౌన్ కమిటీసభ్యులు తుమ్మల పద్మ , అద్దంకి నరసింహ ,కుంభం కృష్ణారెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, దండెంపల్లి సరోజ, ఊటుకూరు మధుసూదన్ రెడ్డి , భూతం అరుణకుమారి, సీతా వెంకటయ్య, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులు ఎస్ కే లతీఫ్ ,ఎండి సుల్తాన్ ,రజిని, విశాలాక్షి, కల్లూరు లక్ష్మి , వి.సులోచన, ఫాతిమా బేగం, పొట్ట బత్తిని పావని ,, రజని, సుల్తానా , నగిన , విజయలక్ష్మి, సూరపల్లి మల్లిక ,తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించామని, అక్కడ అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. రోడ్లు, డ్రెయినేజీ, మంచినీరు ,కరెంటు సరఫరా వంటి సౌకర్యాలు కలించి లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగా రెడ్డి, ఆయూబ్, నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, గుణగంటి రాంచంద్రు, కోడి రెక్క మల్లయ్య, లక్ష్మీ నారాయణ, కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, మంద రాజు,శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





నల్గొండ : కనగల్ మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ అర్హులైన పేదలను గుర్తించి వెంటనే ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కానుగు లింగస్వామి, మండల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల : పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య కోరారు. సోమవారం తహసీల్దార్ కృష్ణ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.చి ట్యాల, గుండ్రాంపల్లి, వట్టిమర్తి గ్రామాలలో ప్రభుత్వం నిర్మించే డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలోఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య,మాదరబోయిన వెంకన్న, పంది నరేష్, కోనేటి రాములు, గోకుల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తవం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని అశోక్ నగర్‌లో గల వర్షిత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రతిష్టను కొందరు వ్యక్తులు వ్యక్తిగత దురుద్దేశంతో దెబ్బతిసే ప్రయత్నం చేస్తున్నారని వర్షిత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కుటాల రాంబాబు చెప్పారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొందరు ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ అనుమతులు లేవంటూ వైద్యాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వారు ఆస్పత్రి పైచేసిన ఆరోపణలు అవాస్తవమని తెలిపారు .ఆసుపత్రికి అన్ని రకాల అనుమతులు ఉన్నాయని ,అసత్య ప్రచారాలు చేసి ఆసుపత్రి ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. అసత్య ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన చిరుమర్తి

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీశ్‌రావుని, జనగాం శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని సోమవారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట పలువురు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటుందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. ఇటీవల మండలంలోని చిన్న అడిచర్లపల్లి గ్రామానికి చెందిన రావుల వెంకటయ్య విద్యుద్ఘాతంతో మృతిచెందాడు. వెంకటయ్య బీఆర్ఎస్‌లో సభ్యత్వాన్ని నమోదు చేసుకోవడంతో రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును సోమవారం కుటుంబ సభ్యులకు ఆయన అందజేసి మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్రంలో ఉన్న కార్యకర్తలందరికీ కూడా అండగా నిలుస్తుందని ఎవరు కూడా అధైర్య పడవద్దన్నారు. మళ్లీ రానున్న ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పైన వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. ఆయన వెంట నాయకులు కేసాని లింగారెడ్డి, రావుల వెంకటేశ్వర్లు, వసుకుల కృష్ణయ్య, గుండాల రాజేష్, వి. బాలు తదితరులు ఉన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు విద్యా బోధన జరిగేటట్లు చూడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు విద్యాబోధన జరిగే విధంగా చూడాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఆకారపు నరేష్ ,కంభంపాటి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 28 రోజులుగా 375 కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన జరగకుండా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను చాయ్ తాగి సమయంలో పరిష్కరిస్తారు అని చెప్పి తాను ఇచ్చిన మాట అమలు చేయకుండా బెదిరింపులకు భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల జీవితంలో ఎలాంటి మార్పు తీసుకురాలేదన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుకునే డ్రాప్ స్టూడెంట్స్ లను తిరిగి డ్రాప్ అవుట్ విద్యార్థులుగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు



రమాత లక్ష్మణ్ నాయక్ కుర్ర సైదా నాయక్ కోరే రమేష్ ముస్కు రవీందర్, నవదీప్,స్పందన సిరి ,జగదీష్, జగన్ నాయక్, సంపత్ వర్షత్, సాయి, నరేష్ పాల్గొన్నారు.

డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా కోటగిరి



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణానికి చెందిన కోటగిరి వెంకటనారాయణను రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ముత్యాలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలు సిద్దిపేట జిల్లాలో జనవరి 4 నుంచి రెండు రోజులపాటు విజయవంతంగా జరిగిన మహాసభల్లో ఎన్నిక చేసారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తానని వారన్నారు. ఈ మహాసభలో నన్ను ఎన్నిక చేసిన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకత్వానికి విప్లవాభి వందనాలు కోటగిరి వెంకటనారాయణ తెలియజేశారు.

రైతు భరోసా రూ.15 వేలు విడుదల చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు



నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా రూ.15వేలు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు రైతు భరోసాతో పాటు రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షలలోపు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, నూతనకల్ మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు గడ్డం ఎల్లయ్య, దేవరాజ్, ముత్తయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- వనమహోత్సవ లక్ష్యాలను సాధించాలి
- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 87 వినతులు స్వీకరించి, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ తెలిపారు. వన మహోత్సవం 2025 కార్యక్రమానికి గాను జిల్లా వనమహోత్సవ సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వచ్చే వర్షాకాలంలో శాఖల వారీగా ప్రభుత్వం నిర్దేశిత ప్రణాళికలు ఇచ్చిందని, 2025-26 ఏడాదికి గాను 59 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని దీనిలో ముఖ్యంగా డీఆర్డీఏ 29 లక్షలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ 15.5 లక్షలు, వ్యవసాయ శాఖకు నాలుగు లక్షలు, ఇరిగేషన్ శాఖకు 2.5లక్షలు మొత్తం 22 శాఖలకు గాను 59 లక్షల మొక్కలు నాటడానికి లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. శాఖల వారీగా వారి లక్ష్యాలను సాధించడానికి చర్యలు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఇచ్చిన లక్ష్యాల ప్రకారం మొక్కలు నాటుట కోసం శాఖల వారీగా ప్రాంతాలను స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. గతంలో నాటిన మొక్కలు సంరక్షించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తప్పకుండా హెల్మెట్, సీటు బెల్టును పెట్టుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ పాటించాలని కలెక్టర్ సూచించారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రత పట్ల ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 9న నిర్వహించే మోటార్ సైకిల్ ర్యాలీని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తప్పకుండా పాల్గొనాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సోమవారం నుండి కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులందరూ తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలను మాత్రమే అనుమతించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అధికారులు తమ వాహనంలో ప్రయాణించినప్పుడు తప్పక సీటు బెల్టు వినియోగించాలని, అలాగే వాహనంలో వెనుక కూర్చున్న వారు కూడా సీటు బెల్టు ధరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, డిఎఫ్ సతీష్ కుమార్, డీఆర్డీఏ పీడీ వివి అప్పారావు, డీడబ్ల్యూఓ నరసింహారావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి బిఎస్ లత, సిపిఓఎల్ కిషన్, డీఎంహెచ్ఓ కోటాచలం, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి, డిటిడిఓ శంకర్, డీఈఓ అశోక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, పశుసంవర్ధక అధికారి డి శ్రీనివాసరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర శర్మ జిల్లా పౌరసరఫరాల అధికారి డి రాజేశ్వర్, డీపీఓ నారాయణరెడ్డి, పిఆర్ఈఈ కే మాధవి, డీడీఐ ఈఓ భాను నాయక్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ధరలను నియంత్రించడంలో కేంద్రం విఫలం

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



నవతెలంగాణ-సూర్యాపేట

రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ఆరోపించారు. సోమవారం స్థానిక మల్లు వెంకట నరసింహ రెడ్డి భవన్‌లో నిర్వహించిన ఐద్వా జిల్లా వర్క్‌షాప్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలపై ధరలభారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని మూలంగా మహిళలు సరైన పోషక ఆహారా పదార్థాలు తీసుకోక పోవడంతో రక్తహీనతతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 16 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలని కోరారు. పౌష్టిక ఆహారం లేకపోవడం మూలంగా పిల్లలలో ఎదుగుదల లోపం ఉందన్నారు. దేశంలో చిన్నారుల ఎదుగుదల రేటు 35.5 శాతంగా ఉందన్నారు. ఐదు సంవత్సరాల వయసు ఉన్న పిల్లల్లో 2.9 శాతం మంది మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో సంపద కొద్దిమంది చేతుల్లోకి పోతుందన్నారు. మూడు పూటలు భోజనం తినని కుటుంబాలు దేశంలో లక్షలాదిగా ఉన్నాయన్నారు. అనేకమంది వ్యాపారస్తులు కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్‌కు సరుకులను తరలిస్తున్నారని విమర్శించారు. వాటిని వెలికితీసి పేదలందరికీ పంచాలని కోరారు. పాలకులు విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై, విద్యార్థులపై, యువతి లపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలను అరికట్టడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గోరంగా వైఫల్యం చెందుతున్నాయని విమర్శించారు. అనేక చట్టాలు వచ్చినప్పటికీ మహిళలపై జరుగుతున్న దాడులు హింస తగ్గడం లేదని చట్టాలను సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాలన్నారు. అనంతరం ఐద్వా కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో కుమ్మరి బజార్ లో మహిళలు ఎదుర్కొంటున్న అధిక ధరల భారంపై సర్వే నిర్వహించారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర అధ్యక్షతన జరిగిన ఈ వర్క్ షాప్ లో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి, జిల్లా నాయకురాలు మేకన బోయిన సైదమ్మ జూలకంటి విజయలక్ష్మి, అందం నారాయణమ్మ, ఇంద్రియాల త్రివేణి, సుందరి రమాదేవి, నెమ్మాది లక్ష్మి, తుమ్మజడ వెంకట కోటమ్మ, ములకలపల్లి ఝాన్సీ, ఆది మల్ల సునీత, పిండిగా నాగమణి, లక్ష్మి ,ఎల్లమ్మ, ప్రమీల, సరిత, ఆవుదొడ్డి భాగ్యమ్మ, ప్రవళిక, కొప్పుల రజిత తదితరులు పాల్గొన్నారు.

వాసవి వనిత క్లబ్‌ల సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణంలోని వాసవి వనిత క్లబ్‌లు సోమవారం సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి సభ్యత సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మెన్ కొత్త లక్ష్మణ్, వాసవి క్లబ్బు అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏకే సుమంత్, కోశాధికారి నకిరేకంటి వంశీ, వనిత క్లబ్ అధ్యక్షురాలు కట్టమూరి విజయ, ప్రధాన కార్యదర్శి గరిణె జ్యోతి, కోశాధికారి చెరుకు కవిత, మాజీ అధ్యక్షులు గోళ్ళ సుధాకర్, కందిబండ శ్రీనివాసరావు, ఊటుకూరి నటరాజ్, గెల్లి లక్ష్మీనరసింహారావు, వాసవి క్లబ్ సభ్యులు పోలిశెట్టి వెంకటేశ్వర్లు, మాశెట్టి సైదయ్య, చందా కిషన్, చెరుకు రాము, వనితా క్లబ్ మాజీ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

ఎన్జీవో కాలనీలో ఆర్చి ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలో ఎన్జీవో కాలనీలోని 3వవార్డులో నూతన ఆర్చి ప్రారంభోత్సవం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామల శివారెడ్డి అరుణ్ కుమార్ వైస్ చైర్మెన్ కోతి సంపత్ రెడ్డి శరని పాల్గొని ఆర్చి మరియు శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ మూడో వార్డులో అభివృద్ధి శరవేగంగా జరిగిందని రోడ్లు డ్రైనేజీ మంచినీటి సమస్య విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలు కాలనీవాసులకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో వైస్ చైర్మెన్‌కు సంపత్ రెడ్డి కాలనీవాసులకు వసతులు కల్పించాడని అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, ఓరుగంటి నాగేశ్వరరావు, రాంగోపి, వేముల వరలక్ష్మి, చిలక బత్తిని సౌజన్య, బొల్లెద్దు ధనమ్మ పని రెడ్డి వెలిదండ సరిత, అట్లూరి మంజుల, గాయత్రి, భాస్కర్ ఎడ్ల విజయ్, ఎరగని గురువయ్య, గంగరాజు పార్టీ నాయకులు బచ్చలకూరి బాబు, జక్కుల మల్లయ్య సైదులు, సులువ చంద్రశేఖర్, బెల్లంకొండ వెంకటనారాయణ, ఆర్ రాజు, శ్రీనివాస్ రెడ్డి, బాబురావు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల కేంద్రంలో టీపీటీఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఎంఈఓ ధారాసింగ్ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు పి వెంకయ్య, ప్రధాన కార్యదర్శి తూర్పు శ్రీనివాస్, మల్లారెడ్డి, రామ చంద్రయ్య, శ్యామ్ కుమార్, చంద్రారెడ్డి, రఘు మధుకుమార్, శ్రీదేవి, అన్నపూర్ణ చారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు పెరిగిన రేట్ల జీవో అమలు చేయాలి



- ఆల్ హమాలీ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు
- కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

హమాలీ కార్మికులకు పెరిగిన రేట్ల జీవో అమలు చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 178 మండల లెవల్ స్టాక్ పాయింట్లల్లో, గిరిజన సహకార సంస్థల్లో 3,600 మంది హమాలీ కార్మికులు పని చేస్తూ పాత రేట్ల ఒప్పందం డిసెంబర్ 2023తో ముగిసి నూతన రేట్లు జనవరి 2024 నుండి అమలు చేయాల్సి ఉండగా నేటికీ జీవో విడుదల చేయక పోవడం అన్యాయం అన్నారు. కూలీ రేట్లు ప్రతీ రెండు సంవత్సరాల కొకసారి పెంచుకొని అమలు చేయాల్సి ఉండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటికీ జీవో విడుదల చేయలేదన్నారు. ఈ విషయంపై పలుసార్లు రాష్ట్ర సివిల్ సప్లై కమీషనర్‌కు తెలియజేసినా ఫలితం లేని కారణంగా సమ్మె నోటీస్ ఇచ్చినా ఫలితం లేని కారణంగా సమ్మెకు దిగవల్సి వచ్చిందన్నారు. 2024 అక్టోబర్ 3న కమీషనర్ సమక్షంలో కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి ఎగుమతీ దిగుమతి చేసే హమాలీలకు 26 రూపాయాల నుండి 29 రూపాయలకు రేట్ల ఒప్పందం కుదుర్చుకున్నారనీ మహిళా స్వీపర్లకు గిడ్డంగి సామర్థ్యం బట్టి అదనంగా రూ.1000 ఇచ్చే విధంగా, బోనస్ రూ.6500 నుండి రూ.7500లకు యూనిఫాం స్టిచ్చింగ్ చార్జీ రూ.1300 నుండి రూ.1600లకు పెంచి ఇతర పిఎఫ్ కూడ అమలు చేస్తామని మూడు నెలలు కావస్తున్న జీవో మాత్రం జారీ చేయలేదన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని నెమ్మాది డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు అమ్మయ్య, ఉపాధ్యక్షుడు ఏసు, నవీన్, మధు, వరుణ్, వీరన్న, వెంకన్న ,లక్ష్మణ్, భద్రయ్య, లింగయ్య, గణేష్, రమేష్, భద్రయ్య, రాంబాబు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక



- డీఎస్పీ రవికుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

సామాజిక బాధ్యతతో ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తూ, సామాజిక సేవలో భాగస్వామ్యం అవుతూ, నిజాలను నిర్భయంగా రాసి ప్రజలలో మంచి పేరు సంపాదించిన పత్రిక నవతెలంగాణ దినపత్రికని సూర్యాపేట డీఎస్పీ రవికుమార్ అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో నవతెలంగాణ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేసి మాట్లాడారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో నవతెలంగాణ పాత్ర ప్రత్యేకమైనదని అన్నారు. ప్రజలకు పాలకులకు వారధిగా పనిచేసి ప్రజా సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలని సూచించారు. పత్రికలలో కథనాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ, ప్రజలకు సమాజంలో జరుగుతున్న వాటిపై తెలియజేసే బాధ్యత పత్రికలదే అన్నారు. అనంతరం నవతెలంగాణ బృందానికి సూర్యాపేట జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ క్రాంతి కుమార్, సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-తుంగతుర్తి

వార్షిక తనిఖీల్లో భాగంగా తుంగతుర్తి మండల పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రవికుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ఎస్సై క్రాంతి కుమార్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో స్టేషన్ సిబ్బంది చేత పెరేడ్ నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పలు రికార్డును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి మాట్లాడారు. యువత మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దని, మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అని అన్నారు. యువత డ్రగ్స్, మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వలన దైనందిన విషయాలపై దృష్టి పెట్టకుండా క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతోపాటు అది ఒక వ్యసనంగా మారి నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. అదేవిధంగా పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. పోలీస్ సిబ్బందికి వచ్చిన మెటీరియల్‌ను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భగవాన్, స్టేషన్ సిబ్బంది సుధాకర్, సైదులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- మున్సిపల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-కోదాడటౌన్

మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు కార్మికులు సోమవారం మున్సిపల్ కమిషనర్ రమాదేవిను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. పురపాలక సంఘం లో గత చాలా సంవత్సరాలుగా చాలీ, చాలని వేతనాలతో పనిచేస్తున్నామని పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగక దుర్భరమైన జీవితం గడుపుతున్నామని తెలిపారు. ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న పీఎఫ్ బకాయిలను జమ చేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కొమ్ము. నాగేశ్వరరావు,కార్యదర్శి కుడుముల. గోపి, నాగరాజు ,సురేష్, ధనమ్మ, లింగమ్మ, నాగమణి, కమలమ్మసుంకర నాగరాజు, దాసు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లోనూ నియోజకవర్గ అభివృద్ధి: ఎమ్మెల్యే



నవతెలంగాణ-తుంగతుర్తి

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజీఏ నుండి రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సంగెం నుండి నూతనకల్ వరకు 12 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య వైద్యం, రవాణా రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తు చేశారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో తుంగతుర్తి రూపురేఖలు మారుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ, మండల కాంగ్రెస్ నాయకురాలు దాయం ఝాన్సీ రెడ్డి,మాజీ సర్పంచ్ అనోక్ గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి సిడిపిఓ శ్రీజ, అంగన్వాడీ టీచర్లు మాధవి, మంగమ్మ, కళమ్మ, ఉమ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

'అమిత్‌షా వ్యాఖ్యలు ఆక్షేపనీయం'



నవతెలంగాణ-పాలకీడు

అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలు ఆక్షేపనీయమని, రాష్ట్రంలో కాంగ్రెస్ హామీలు అమలు కావడంలేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అనంత ప్రకాశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వడ్డే సైదయ్య అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ(ఎం) మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వల్ల నేడు దళిత, బడుగు బలహీన వర్గాల వారు, హక్కులను అనుభవిస్తున్నారని, చట్టసభలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే కుట్రలో భాగమే అమిత్ షా వ్యాఖ్యలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా జాప్యం చేస్తుందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అనేక నిర్బంధాలను, కష్టాలను అనుభవించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పగడాల మట్టేష్, మండల నాయకులు మాజీ సర్పంచ్ గుర్రం ధన మూర్తి, మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, ఎర్ర మల్లారెడ్డి వడ్డే సైదయ్య, అర్లపూడి వీరభద్రం, మాతంగి ఏసురత్నం, నన్నే పంగ రమేష్, రంగి కృష్ణ పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

- మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, సీనియర్ సివిల్ జడ్జి సురేష్



నవతెలంగాణ-కోదాడటౌన్

మెప్మా విభాగంలో పనిచేస్తున్న మహిళలు పట్టణంలో అట్టడుగునా ఉండే పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని మండలా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సిబ్బందితో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదరికం, నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. పేదలకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, కమిషనర్ రమాదేవి న్యాయవాదులు గట్ల నరసింహారావు, అక్కిరాజు యశ్వంత్,అబ్దుల్ రహీం, ఉయ్యాల నరసయ్య, చలం, బండారు రమేష్ బాబు, మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఐఏఎల్ న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయాలి

నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి భవ్య బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కే మూర్తి, ఐఏఎల్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ గట్ల నరసింహారావుతో కలిసి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐఏఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ కోదాడ అధ్యక్షులు అబ్దుల్ రహీం,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గట్ల నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్ కోడారు వెంకటేశ్వరరావు, సెక్రటరీ వెంకటాచలం ఆవుల మల్లికార్జున్ మల్లికార్జున్ బెల్లంకొండ గోవర్ధన్ దొడ్డ శ్రీధర్ సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, సిలివేరు వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీ దిమ్మెను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మునగాల

మండలంలోని వెంకట్రామపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పార్టీ దిమ్మెను సోమవారం కోదాడ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజలకిచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోకార్యకర్తలు ఐక్యంగా పనిచేసి మంచి ఫలితాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అ ధ్యక్షులు కీత రమేష్, మండల పా ర్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రె డ్డి,నాయకులు కాసర్ల కోటేశ్వర రా వు,గరిణె శ్రీధర్,వుప్పుల జానకి రె డ్డి,మండల ప్రధాన కార్యదర్శి జిల్లే పల్లి వెంకటేశ్వర్లు,మండల యూ త్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, వి జయ్,వీరభద్రరావు,నాగి,జెట్టి శ్రీ ను,కోడి నర్సయ్యపలువురు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం | జనవరి 07, 2025 | www.navatelangana.com

తాటి, ఈత, ఖర్జూర చెట్ల పెంపకానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

తాటి, ఈత, ఖర్జూర పెంపకానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ రామన్నపేట గౌడ కులస్తులు సోమవారం తహసీల్దార్ లాల్ బహదూర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 584లో దాదాపు 90 ఎకరాల ప్రభుత్వస్థలం ఉన్నదన్నారు.గీత కార్మికులకు కల్లు గీయడానికి సరిపడా తాటి, ఈత, ఖర్జూర చెట్లు పెంచుకోవడానికి 10 ఎకరాల స్థలం కేటాయించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో గౌడ కులస్తులు లగ్గోని యాదయ్య, గంగపురం యాదయ్య, వెంకటయ్య,సైదులు,భూపతి నరసింహం, చెర్కు శివరాజు, వీరమల్ల లక్ష్మి నారాయణ, నోముల వెంకన్న, వీరామల్ల ముత్తయ్య, బాలగోని మల్లయ్య, బందారపు కృష్ణ ఉన్నారు.

మైనర్లు బైక్‌రైడ్ చేయొద్దు

● ట్రాఫిక్ ఎస్ఐ యాదయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్



మైనర్లు బైక్ రైడ్ చేయకూడదని చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ యాదయ్య విద్యార్థులకు తెలిపారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లోని పదో తరగతి విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి వివరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ విధిగా పాటించాలని, రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయొద్దని తెలిపారు.కారులో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు విధిగా సీట్ బెల్ట్ ధరించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ రాంరెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ జైపాల్‌రెడ్డి, కానిస్టేబుల్ వెంకటేశ్, పాఠశాల చైర్మెన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి పట్టణంలోని ఆర్ అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఈ నెల 12 న భువనగిరి పట్టణంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు,భువనగిరి ముద్దుబిడ్డ జిట్టా బాలకృష్ణారెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణకు సంబంధించి పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిట్టన్న విగ్రహ నిర్మాణ కమిటీ నాయకులు చిలుగురి సత్తిరెడ్డి,రత్నపురం శ్రీనివాస్,శీలం క్రాంతిరెడ్డి మాట్లాడారు. జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీలకతీతంగా భువనగిరి నియోజకవర్గ ప్రజలు పాల్గొని వారికి ఘన నివాళులర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్, దండెబోయిన నవీన్,దర్గాయి గణేష్,నర్సింహ,బరిగే శంకర్, అర్జున్‌రెడ్డి,సతీష్, నీలభాను,రాజుయాదవ్, మందడిరాజు,చేగూరి వంశీ,వేమన్‌రెడ్డి,యాస సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతుభరోసా ఎకరాకు రూ.15వేలివ్వాలి

నవతెలంగాణ-మోటకొండూరు

రైతుభరోసాను వానాకాలం పంటతో కలిపి ఎకరాకు రూ.15వేలను రైతుల ఖాతాల్లో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో రైతు సంఘం సభ్యత్వం చేర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరాకు రైతుభరోసా రూ.15వేలిస్తామని చెప్పి నేడు రాష్ట్ర కేబినేట్‌లో రూ.12వేలిస్తామని నిర్ణయించడం అన్యాయమన్నారు. కనీస మద్దతు ధర లభించకపోవడం, అప్పుల బారిన పడడమే రైతుల ఆత్మహత్యలక కారణమని స్వామినాథన్ కమిషన్ గుర్తించి రిపోర్టును ప్రభుత్వాల ముందుంచిందన్నారు. రైతాంగ ఆత్మహత్యలను అరికట్టడానికి గత ప్రభుత్వం రైతుబంధును అమలు చేసిన విషయం అందరికీ విధితమేన న్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా వానాకాలం సీజన్ రైతు భరోసా ఎకరాకు రూ.7,500 ఇవ్వక పోవడంతో రైతాంగంలో అనేక అనుమానాలకు తావిస్తుం దన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన రాష్ట్ర క్యాబినెట్ పునరాలోచించి రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ.15 వేలివ్వాలని డిమాండ్ చేశారు.తన ఆలోచన మార్చుకోకపోతే రైతాంగంలో వ్యతిరేకత పెరిగి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు వంగపల్లి సాయిలు, కొల్లూరు శ్రీహరి, నాయకులు గాజుల శ్రీనివాస్, చీరాలఉపేందర్, మొగిలిపాక నర్సింహ, పేరబోయిన పద్మనాభం, బండి నర్సింహ,వడ్డెబోయిన యాదయ్య, బొట్ల ఐలయ్య, పుల్లెమల్లయ్య, బొట్లమంగపతి, పల్లపుఈదులు, బొట్ల కృష్ణ, మల్లయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



వీరశైవ లింగాయత్ లింగ బలిజ నూతన మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-మోటకొండూరు

మండలకేంద్రంలో సోమవారం వీర శైవ లింగాయత్ లింగ బలిజ నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ఆకుల కోటీశ్వర్, ఉపాధ్యక్షులుగా గోశెట్టి వీరేశం, గంగ సాయిచరణ్, ప్రధాన కార్యదర్శిగా గోధుమల శివకుమార్,సహాయ కార్యదర్శి గంగా శివప్రసాద్, కోశాధికారిగా కోతులాపురం బసవేశ, కమిటీ సభ్యులు, గోషెట్టి అనూష, గోధుమలశోభ, కోతులపురం ఈశ్వరమ్మ, ఆకులరమ్య, గంగా మంజుల,గౌరవ అధ్యక్షులుగా కోతులపురం మహా లింగయ్యను ఎన్నుకున్నారు.

ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన వీరవల్లి వాసులు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

హైదరాబాద్ ఫిషర్ భవన్‌లో ఫిషర్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్ మెట్టు సాయికుమార్‌ను వీరవెల్లి మత్స్య కార్మిక సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పెండింగ్‌లో ముదిరాజ్ భవనానికి నిధులు కేటాయించాలని, జిల్లాలో ఉన్న అన్నిగ్రామాల మత్స్యశాఖ సొసైటీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. యాదాద్రి జిల్లాలోని అన్ని గ్రామాల చెరువులను గోదావరి నీళ్లతో నింపి మత్స్యసంపదను పెంచాలని, సొసైటీలు లేని గ్రామాల అన్నింటికి సొసైటీలు ఇవ్వాలని కోరారు. స్పందించిన చైర్మెన్ మాట్లాడుతూ మత్స్యకార్మికులందరికీ అండగా ఉంటానని, సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీరవెల్లి ముదిరాజ్ సంఘం మత్స్య అధ్యక్షులు సోకం రాజశేఖర్, ముదిరాజ్,ఉపాధ్యక్షులు బీమరి మచ్చేందర్, కార్యదర్శి సోకం వేమనకృష్ణ, సభ్యులు రేగు శ్రీశైలం, తమ్మల నీలెయ్య బీమరి మల్లేష్ పాల్గొన్నారు.



గ్రామపంచాయతీని ముట్టడించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని జై కేసారం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీని సోమవారం ముట్టడించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాగీరు కిష్టయ్య, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నిధులు లేక సమస్యల నిలయాలుగా మారా యన్నారు.పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. అన్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలు, అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు ,అండర్ గ్రౌండ్ డ్రయినేజీని పూర్తి చేయాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు.అనంతరం ర్యాలీగా వెళ్లి గ్రామాల సమస్యలను గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు బోదాసు వెంకటేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, నాయకులు మాదగోని మారయ్య, ఎడ్ల నర్సింహ, రాగీరు యాదయ్య, పొట్ట సాంబశివులు, పర్సగోని లింగస్వామి, బోదాసు నరేష్,దొడ్డి రాములమ్మ, పాలమాకుల లక్ష్మమ్మ,వనంవిజయకుమార్,పాలమాకుల రాకేష్, రుద్రగోని మధు, సమ్మిరెడ్డి సత్తిరెడ్డి, అన్నంరాముడు,గంగాదేవి లింగస్వామి, తుపాకుల సాయి,తుపాకులవినయ్ పాల్గొన్నారు.



మిషన్ భగీరథ మంచినీటి సరఫరా చేయాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ మంచినీటి సరఫరా చేయాలని బీజేపీ రామన్నపేట ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు రాపోలు రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ చాలా గ్రామాలకు పైప్‌లైన్లు నిర్మాణం అసంపూర్తిగానే ఉందన్నారు. త్వరితగతిన పైపులైన్ల నిర్మాణం పూర్తి చేసి ప్రతి గ్రామంలోని ఇంటింటికి నీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ మండలాధ్యక్షులు పల్లపు దుర్గయ్య, తదితరులు ఉన్నారు.



ఏడీజీపీని కలిసిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

నూతన సంవత్సరాన్ని పురస్కరింతచుకుని రాచకొండ మాజీ సర్పంచ్ కాట్రాక్ సాగర్, తిప్పాయి గూడెం మాజీ సర్పంచ్ వీరేశంగౌడ్ అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాచకొండ అభివృద్ధికి పోలీసు శాఖ నిధులు కేటాయించాలని కోరారు.



మిషన్ భగీరథ కార్మికులకు కనీసవేతనం రూ.26 వేలివ్వాలి

● సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి


మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ ఎస్ఈ కార్యాలయం ఎదుట నిరసన చేసిన డీఈకి ,మెగాఆఫీస్ ఇన్‌చార్జిలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కనీస వేతనం ప్రభుత్వమే నేరుగా బ్యాంక్ ద్వారా రూ.26 వేలివ్వాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.రోజు రోజుకుకు నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. పిల్లల చదువులు, అవసరాలు రూ.10వేలతో తీరే పరిస్థితి లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.ప్రమాద బీమా సౌకర్యం రూ. 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీహెచ్.మల్లేశ్, జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు ,సంపత్‌కుమార్, కుమారస్వామి, నాయకులు ఉపేందర్,మహేష్, శ్రీకాంత్, చంద్రయ్య, వి. జంగయ్య ,చంద్రయ్య మైసయ్య, లింగస్వామి, పరుశరాములు, కుమారస్వామి జంగయ్య,కరుణాకర్ పాల్గొన్నారు.



క్రీడాకారులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకోవాలి

● ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



క్రీడాకారులు క్రీడలలో రాణించేందుకు ,ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకోవాలని సీపీఐ శాసనసభా పక్ష నేత, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.ఆలేరు నియోజకవర్గస్థాయి ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలల క్రీడోత్సవాలను మండల కేంద్రంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో, ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కోకో, కబడ్డీ, వాలీబాల్ ,అథ్లెటిక్స్ విభాగంలో బాలబాలికలకు క్రీడలు నిర్వహించారు.మూడు రోజులపాటు నిర్వహించనున్న క్రీడల సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కుణంనేని సాంబశివరావు హాజరయ్యారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం, మానసికోల్లాసం ఏర్పడుతుందన్నారు. క్రీడలలో రాణించి ఈ ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. నేటి యువత రామచంద్రారెడ్డి , కమలాదేవి దంపతులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, ఆరుట్ల ఫౌండేషన్ చైర్మెన్ సుశీలాదేవి, శ్రీకాంత్‌రెడ్డి, మాధవి, అవినాష్‌రెడ్డి , నిర్వాహకులు పూల నాగయ్య, గడసంతుల మధుసూదన్, మాదానిజోసెఫ్, భాస్కర్, దశరథరెడ్డి, రీటా, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2025 డైరీ, క్యాలెండర్లను మండల విద్యాధికారిణి లక్ష్మీ సోమవారం కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. అనంతరం మండల కార్యవర్గ సభ్యులు ఆలేరు తహసీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో , స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జెడ్పీహెచ్ఎస్ ఆలేరు బాయ్స్, గర్ల్స్ పాఠశాలలో క్యాలెండర్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీపీఆర్పీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎర్రగోల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎండి. సయ్యద్, కోశాధికారి జూకంటి అంజయ్య,సభ్యులు భాస్కరా చారి, సత్యనారాయణ, సిద్ధేశ్వర్,పరమేశ్వర్ పాల్గొన్నారు .

తలసానిని కలిసిన యాదవ సంఘం నాయకులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రివర్యులు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ యాదాద్రి భువనగిరి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ సంఘం నాయకులు హైదరాబాదులో తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. శ్రీ యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి వారి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్యయాదవ్,జిల్లా యూత్ ప్రెసిడెంట్ ముఖ్యర్ల సతీష్‌యాదవ్,ఆలేరు అసెంబ్లీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్‌యాదవ్,నక్కల చిరంజీవి, ఆకుల నరేష్‌యాదవ్,శ్రీరామ్‌యాదవ్ పాల్గొన్నారు.





కేటీఆర్‌ను కలిసిన స్థానిక బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట

మాజీ మంత్రి కేటీఆర్‌ను, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్ఎస్ రామన్నపేట మండల నాయకులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులోని ఆ పార్టీ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని రామన్నపేట మండలంలో నెలకొని ఉన్న సమస్యలను ఆ పార్టీ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ తెలిపారు. కాలుష్యకారకమైన అదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకోవడానికి ప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోతరాజుసాయి, బందెలరాములు, బొడ్డు అల్లయ్య, ఎండి ఆమేర్, రామిణి లక్ష్మణ్, బాలగోని శివ, లవణంరాము, ఉపేందర్, మోసబ్, చెరుకు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



వేతనాలు చెల్లించాలని అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామపంచాయతీ కార్మికులు అంబేద్కర్ విగ్రహం ముందు సోమవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ మాట్లాడారు.గతంలో పెండింగ్ వేతనాలివ్వాలని మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశామని తెలిపారు. కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసినా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని తెలిపారు.గ్రామపంచాయతీలో ఆరు నెలలు నుండి వేతనాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమం చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామ పంచాయతీల కార్మికులు నిరసన వ్యక్తం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మాంద్ర శీను,ఘర్ష శంకర్, ప్రమీల,మారమ్మ, పరమేష్,రమేష్,కిష్టయ్య, అండాలు,సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి మోసపూరిత వాగ్దానాలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రైతులకు రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలిస్తామని చెప్పి రైతు ఖాతాలో వేయకుండా కాలయాపన చేస్తూ రూ.12వేలకు కుదిస్తూ కాంగ్రెస్ మోసం చేసిందని, ఆ పార్టీకి రానున్న కాలంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు.సోమవారం నేతాజీ చౌరస్తాలో పార్టీ కార్యకర్తలతో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, రూ.2లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ లింగస్వామి,.కౌన్సిలర్ సామలమల్లారెడ్డి, కోటమల్లారెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి ,గుణగంటి మల్లేశం, మహిపాల్‌రెడ్డి, బత్తులశ్రీశైలం, నోముల మాధవరెడ్డి,చింతకింది కిరణ్, శ్రవణ్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో..



భువనగిరిలో..

రామన్నపేట : ఎన్నికలకు ముందు రైతులకు హామీ ఇచ్చినట్లు రైతు భరోసా డబ్బులు ఎకరాకు రూ.15వేలివ్వాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతుబంధు పథకం కింద ఇచ్చే పెట్టుబడి సాయం ఏటా ఎకరానికి 15 వేలు ఇస్తామని ఆశలు పెట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు 12వేలు ఇస్తామని దగా చేస్తుందని ఆరోపించారు.సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇవ్వడం రైతులను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. భూమి కలిగిన రైతులకే కాకుండా కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని చెప్పి ఈ విషయాన్ని క్యాబినెట్‌లో ప్రస్తావించకపోవడం దారుణమన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ తదితరులు ఉన్నారు.

భువనగిరికలెక్టరేట్ : ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రతిరైతుకూ రైతు భరోసా సాయం కింద ఎకరాకు రూ.15 వేలివ్వాలని బీఆర్ఎస్ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలుపుల అమరేందర్, కంచి మల్లయ్య, జక్క కవిత రాఘవేందర్‌రెడ్డి, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, తాడూరి భిక్షపతి పాల్గొన్నారు.

అమరుల ఆశయాలు వృథా కావు

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శ్రీనివాసచారి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



అమరుల ఆశయాలు వృథా కానివ్వమని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శ్రీనివాసచారి అన్నారు.ఆదివారం అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని శేరిగూడెం గ్రామానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు బండారు మల్లారెడ్డి మృత దేహంపై సోమవారం పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. మల్లారెడ్డి అకాల మృతి పట్ల సంతాపం తెలిపారు. కుటుంబానికి సానుభూతి తెలిపారు. 2000సంవత్సరంలో పార్టీలో చేరిన మల్లారెడ్డి రైతుసంఘం, వ్యవసాయకార్మిక సంఘంలో పనిచేస్తూ పార్టీ ఇచ్చిన అనేక కార్యక్రమాల్లో ముందుండేవాడన్నారు.పార్టీ అభివృద్ధి కోసం పాటుపడేవాడన్నారు.ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన చివరి వరకు పార్టీని నమ్మి పని చేశాడన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి,సీనియర్ నాయకులు సురుకంటి శ్రీనివాస్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు కర్తల భిక్షం,గ్రామ శాఖ కార్యదర్శి గుంటోజు సుదర్శన్‌చారి,కర్తల సత్తయ్య,బద్దంమల్లారెడ్డి,వెలిమినేటి బస్వారెడ్డి,వెలిమినేటినర్సిరెడ్డి, తుమ్మల శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నర్సిరెడ్డి, సింగం నర్సింహ, బద్దం శ్రీనివాస్‌రెడ్డి,సంపతి గోపాల్‌రెడ్డి,దోనూరు బుచ్చిరెడ్డి,దోనూరు నారాయణరెడ్డి,తుమ్మల జలంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాధులు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని 29వ వార్డు తాతానగర్ ముదిరాజ్, గంగపుత్ర కులస్తులశ్మశానవాటికలో ఆదివారం రాత్రి ముదిరాజ్ కులస్తుల సమాధులను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం కలెక్టర్, ఏసీపీలకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మెన్ పెంట నర్సింహ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శాగంటి నర్సింహ, నాయకులు గుర్రాల మల్లేష్, గంగపుత్ర సంఘం నాయకులు నర్ల నర్సింగ్‌రావులు మాట్లాడారు.తాతానగర్ జిల్లా ప్రభుత్వాస్పత్రికి ఎదురుగా శ్మశానవాటికలో మా తాత ముత్తాతల కాలం నుండి చనిపోయిన మా కులస్తులను అంత్యక్రియలు, ఖననం చేస్తున్నామని తెలిపారు.150 ఏండ్లుగా పూర్వీకుల సమాధులు ఈ వాటికలో ఉన్నాయని తెలిపారు.దీనికి ఆక్రమించుకునేందుకు మందడి లక్ష్మారెడ్డి తండ్రి పద్మారెడ్డి,వీరికి సంబంధించిన వ్యక్తులంతా కలిసి యత్నిస్తున్నారని ఆరోపించారు. ఈక్రమంలో 50 నుండి 60 సమాధులను కూల్చివేశారని పేర్కొన్నారు.ఆదివారం రాత్రి స్మశానంలో జేసీబీ టీఎస్ 15ఇఇ 1496 పని చేస్తూ కనబడగా పోలీసులకు సమాచారం ఇచ్చినట్టు చెప్పారు. కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో గుర్రాల శ్రీనివాస్, గుర్రాల దశరథ, ఏలూరు భిక్షపతి, జిన్న కృష్ణ, గుర్రాల కిష్టమ్మ, గుర్రాల శ్రీనివాస్, గుర్రాల శివ నాగేందర్, గుర్రాల నాగరాజు, లక్ష్మయ్య, శ్రీశైలం, వెంకటేష్ ఉన్నారు.

రైతు భరోసా కోసం రైతులను తిప్పలు పెడుతున్నారు..

నవతెలంగాణ-బొమ్మలరామారం

రాష్ట్ర ప్రభుత్వం గత వానాకాలం, యాసంగి పంటలకు ఎకరాకు 7500/- రూపాయలు ఇస్తానన్న వాగ్దానాన్ని పక్కనపెట్టి రైతులు మళ్లీ అప్లై చేసుకోవాలనడం సరైనది కాదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బొమ్మల రామారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం రైతులకు ఎకరాకు రూ.15వేలి స్తామని చెప్పి నేడు రూ.12 వేలిస్తామనడం సరి కాదన్నారు. ప్రభుత్వం దగ్గర రాష్ట్రంలోని రైతుల వివరాలు ఉన్నప్పటికీ మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని అనడం కాలయాపన చేసేందుకు దారి తీస్తుందన్నారు. వ్యవసాయ అధికారుల వద్ద వ్యవసాయయోగ్యమైన భూముల వివరాలు ఉండగా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అనడం లబ్దిదారులను తగ్గించేందుకు జరిగే కుట్రలో భాగమేనన్నారు.షరతులు లేకుండా రైతులందరికీ రైతు భరోసా జనవరి 26న చెల్లించాలన్నారు.రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు.శామీర్‌పేట రిజర్వాయర్ ద్వారా రైతులకు నీటిని అందించాలని బహిరంగ సభలో మాట్లాడిన విధంగా ముఖ్యమంత్రి వెంటనే పనులను ప్రారంభించాలన్నారు.అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు. దేవాదాయ, ధర్మాదాయ, వక్ఫ్ భూములను సాగు చేస్తున్న సాగుదారుల పేర్లు రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ముక్కర్ల పున్నమ్మ, నాగరాజు, ముక్కర్ల బాలనర్సింహ, ఎల్లయ్య, దేవేందర్, మంగ,యాదయ్య పాల్గొన్నారు.



శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యుల ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండల కేంద్రంలో సోమవారం బీసీకాలనీలో భక్త మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు, ఇటీవల అనారోగ్యంతో మరణించిన సంఘం సభ్యుడి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి సంఘం తరపున రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాశికంటి ఉపేందర్, చలం, గుజ్జ పాండు,సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పిసాటి బాల్‌రెడ్డికి సీపీఐ(ఎం)తో సంబంధం లేదు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన పిసాటి బాల్‌రెడ్డికి సీపీఐ(ఎం)తో సంబంధం లేదని ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కొంతం శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిసాటి బాల్‌రెడ్డి రెండేండ్ల కింద సీపీఐ(ఎం) నుండి వీడి వెళ్లారన్నారు.కానీ సోమవారం సీపీఐ(ఎం)కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరానని తప్పుడు ప్రకటనలు ఇవ్వడం భావ్యం కాదన్నారు.రక్తం ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ప్రజల్లో ఉంటుందని పేర్కొన్నారు.

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన చింతల

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



హైదరాబాదులో నందినిహిల్స్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు బయలుదేరుతున్న సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి కలిశారు. ఆయన వెంట మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఉన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మద్దిరాల

మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) 2025 నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీలను మండల విద్యాధికారి తండు వెంకటనారాయణ గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం వీరన్నలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, జిల్లా ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాస్ మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి-పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 317 జీవో బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంపల సాల్మన్, గంగాధర సురేష్ కుమార్ జిల్లా నాయకులు కోడిపాక మల్లికార్జున్, పొన్నాల వెంకటేశ్వర్లు, రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ కరుణాకర్,రజిత, శోభారాణి, రాజేశ్వరి, విష్ణుకుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-చిలుకూరు



గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని గ్రామ కార్యదర్శి గుండపనేని రామారావు అన్నారు. సోమవారం మండలంలోని ఆచార్యగూడెం గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఏ నిధులు రూ.4 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాలలో సర్పంచులు లేకపోవడంతో అధిక భారం గ్రామపంచాయతీ కార్యదర్శుల పై పడింది అన్నారు గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య మాజీ జెడ్పిటిసి బోలిశెట్టి శిరీష నాగేంద్రబాబు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు మైలార్శెట్టి రాంబాబు మాజీ సర్పంచ్ మూసి లక్ష్మీనారాయణ మాజీ ఉపసర్పంచ్ సా రెడ్డి నర్సిరెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ కాకి సీతారామయ్య మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ సైదిరెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి

ఇందిరమ్మ ఇంట్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-క్లాక్‌టవర్



పట్టణంలోని గొల్లగూడ హాస్పిటల్ నుండి పెద్దబండ వరకు రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. సోమవారం ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రోడ్ వెడల్పు కార్యక్రమం చేపట్టిన సందర్భంలో జిల్లా కేంద్ర హాస్పిటల్ నుండి పెద్ద బండ సెంటర్ వరకు సుమారు 60 ఇండ్లు పూర్తిగా ,కొన్ని పాక్షికంగా కొన్ని కోల్పోయినారని తెలిపారు. ప్రభుత్వం స్థలం తీసుకున్నప్పటికీ ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. మిగిలిన స్థలంలో ఇల్లు కట్టుకున్న వారికి రూ.5లక్షల ఆర్థిక సహకారం అందిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందని అన్నారు. ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లోనే ఇల్లు నిర్మించుకొని ఒక ఇంట్లో మూడు నాలుగు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు ఎంపికలో 20,42,43 వార్డు పరిధిలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన బాధితులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌తో సంబంధం లేకుండా పొజిషన్ ఆధారంగా ఇందిరమ్మ ఇంటి మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ 20 42 43 వార్డుల రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయిన బాధితులు సుంకరబోయిన లక్ష్మి, మన్నె శంకర్ కొత్త అశోక్ లక్ష్మీ, చింతల,సైదమ్మ చింతల యాదమ్మ, బోళ్ళ రమేష్ , బోళ్ల రాము, సోమగాని లక్ష్మణ్ సోమగాని రాము, వై సుజాత, కొత్త సోమలింగం, బోయపెల్లి చంద్రమ్మ, జి మంగమ్మ, కే జ్యోతి, మచ్చ లింగయ్య, ఖమ్మంపాటి మారయ్యతదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలు విలువలను పెంపొందించాలి



● డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడటౌన్

విద్యా సంస్థలు సమాజంలో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేయాలని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురంలో మదీనా తుల్ ఉలూం మదర్స స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో బాల్యం నుండే విజ్ఞానంతో పాటు సమాజంపై అవగాహన కల్పించాలన్నారు. మదీనా తుల్.. ఉలూమ్ మదర్స చక్కని నడవడికతో కూడిన ఆధ్యాత్మిక సామాజిక విద్యను అందించి ఉభయ రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతలు పొందడం కోదాడకే గర్వకారణం అన్నారు. గత 50 ఏండ్లుగా మదర్సను స్థాపించి ఉచిత వసతితో విద్యను అందిస్తున్న పాఠశాల వ్యవస్థాపకులు అబ్దుల్ ఖాద్రి రాషాదీ, మౌలానా అహ్మద్ నద్విలు అభినందనీయులన్నారు. మరో ముఖ్య అతిథి ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా మెంబర్ మౌలానా అబూ తాలిబ్ రహమానీ మాట్లాడుతూ.. సమాజంలో ధర్మరక్షణ ఆధ్యాత్మిక విద్యాసంస్థలతోనే జరుగుతుందన్నారు. లోక కళ్యాణం కోసం ఆధ్యాత్మిక సంస్థలు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించి పరిపూర్ణమైన వ్యక్తులుగా తయారు చేయాలన్నారు. జాతీయ సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు మదర్సాలో గత 50 ఏళ్లుగా వందలాది మంది విద్యార్థులు హఫీజ్ కోర్సులు పూర్తి చేయడం అభినందనీయమన్నారు .పేదల కోసమే విద్యాసంస్థను ఏర్పాటు చేసి లాభాపేక్ష లేకుండా ధర్మరక్షణ కోసం సమాజ బాగు కోసం కృషి చేస్తున్న మౌలానా అబ్దుల్ ఖాదిర్ రషాది ఆదర్శప్రాయులన్నారు మదర్సాలో విద్య పూర్తి చేసిన విద్యార్థులు మదర్సా యొక్క ఔన్నత్యాన్ని కాపాడాలన్నారు. ఈ సందర్భంగా ఖురాన్ లోని సమాజ హిత అంశాలను ఆయన ప్రస్తావించారు గత రెండు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న స్వర్ణోత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ముస్లింలు, పూర్వ విద్యార్థులు భారీగా తరలివచ్చారు. మదర్సా మైదానం మొత్తం జనంతో కిటకిటలాడింది అర్ధరాత్రి వరకు ఆధ్యాత్మిక ప్రసంగాలు అల్లాను కీర్తిస్తూ పాడిన స్తోత్రాలు సభికుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించాయి నిర్వాహకులు అహ్మద్ మౌలానా నదివి మాట్లాడుతూ మదర్సా స్వర్ణోత్సవాలు కోదాడలో చారిత్రాత్మకంగా నిలిచిపోతాయి అన్నారు. ఈ సందర్భంగా వందలాది మందికి అన్నదానం నిర్వహించారు.

'రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం'

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ రైతులను మోసం చేస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య విమర్శించారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతన్నకు మద్దతుగా యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించే నిరసన ర్యాలీ, రోడ్డుపై ధర్నా కార్యక్రమానికి మండలంలోని రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. రైతు భరోసా కింద రూ. 15 వేలను రైతులకు అందజేస్తామని ఎన్నికల సమయంలో హామీనిచ్చి, నేడు మాటమార్చిన కేవలం రూ. 12 వేల ఇవ్వడంలో సవాలక్ష షరతులను పెట్టి జనవరి 26న రైతు భరోసా మోసానికి అధికారికంగా తెరలేపుతున్నదని మండిపడ్డారు. రైతుభరోసాపై ముఖ్యమంత్రి తీరు పట్ల రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మండిపడ్డారు. ఉద్యానవన రైతులు, ఉద్యోగులకు రైతు భరోసాను ఇవ్వడం పట్ల స్పష్టత లేదన్నారు. కాంగ్రెస్ 420 హామీ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఎవర్ని మోసం చేసేందుకు ఇన్ని హామీలిచ్చారో చెప్పాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టేక్కేందుకు మాత్రమే రైతుభరోసా నిర్ణయం తీసుకుందన్నారు. రైతు భరోసాపై స్పష్టమైన హామీనివ్వకుండా కాంగ్రెస్ నేతలను ఎక్కడిక్కడ అడ్డుకుంటామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మిట్ట వెంకటయ్య, పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి, నాయకులు గుండ్లపల్లి వెంకటేశ్ గౌడ్, ఆరే శ్రీదర్ గౌడ్, కాంటేకర్ పవన్కుమార్ పాల్గొన్నారు.

కట్కూరి రామచంద్రారెడ్డి సేవలు ప్రశంసనీయం

సీపీఐ శాసనసభా పక్ష నేత సాంబశివరావు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు, స్వాతంత్ర సమర యోధులు, మాజీ శాసన సభ్యులు కట్కూరి రామచంద్రారెడ్డి ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయమని సీపీఐ శాసనసభా పక్ష నేత, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో సోమవారం రామచంద్రారెడ్డి 43వ వర్థంతిని పురస్కరించుకొని బస్టాండ్ వద్ద కట్కూరి దంపతుల విగ్రహాలకు పూలమాలలేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం పోరాటాలు కట్కూరి రామచంద్రారెడ్డి చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ , జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, గుట్ట మండల కార్యదర్శిలు కనకయ్య, మహేందర్, పరుశరాములు, ఆంజనేయులు,దార బోదయ్య, గొట్టిపాముల రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సైన్స్ ఫెయిర్ ఇన్‌స్పైర్ మానెక్ ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నల్లగొండలోని డాన్ బోస్కో స్కూల్ లో జరిగిన జిల్లా సైన్స్ ఫెయిర్ ఇన్‌స్పైర్ మానెక్ అవార్డు 2023-24 ప్రదర్శనలో మండల పరిధిలోని నక్కలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు మారోజు ఉమా సారథ్యంలో ఆ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో రెండు బహుమతులు సాధించారు.ఫ్యాక్టరీ నుండి వచ్చే వ్యర్థపు నీటిని శుద్ధి చేసి వినియోగించే విధానాన్నిసహజ వ్యవసాయం విధానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నక్కలపల్లి తరగతి విద్యార్థులు జిల్లాస్థాయి తృతీయ బహుమతి అవార్డును తెలంగాణ కౌన్సిల్ చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి చేతుల మీదుగా బహుమతులను, సర్టిఫికెట్ అందుకున్నారు. గైడ్ టీచర్ మారోజు ఉమా ఆధ్వర్యంలో విద్యార్థులు మత్స్యగిరి, లోకేష్, రహిమాన్. వ్యర్థపు నీటిని శుద్ధి చేసి వినియోగించే విధానం ఇచ్చిన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఎనిమిదో తరగతి విద్యార్థి లికుమారి జి. దుర్గాభవానిలి ప్రదర్శన సహజ వ్యవసాయ పద్ధతులు సులభతరంగా వ్యవసాయం చేసే విధానాన్ని ప్రదర్శించారు ఫ్యాక్టరీ నుండి వచ్చే వ్యర్థపు నీటిని వృధా కాకుండా తిరిగి వినియోగించే విధానాన్ని వివరించారు. వ్యర్థపు జలాలను సేకరించి ఒక ట్యాంకు నందు నిల్వ చేయాలి అలా చేసిన నీటినివివిధ ప్రక్రియల ద్వారా శుద్ధి చేసి శుద్ధి చేయబడిన నీటిని ఒక ట్యాంక్ నందు నిలువ చేసుకొని గార్డెన్ కు సివిల్ అవసరాలకు వినియోగించుకునే విధానాన్ని వివరించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ-చండూరు

నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహా సభ సహకారంతో చండూరు మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం, సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో స్థానిక భవాని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు తేలు కుంట్ల చంద్రశేఖర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిబిరం లో సుమారుగా 250 మందికి పరీక్షలు చేసి 35 మందికి ఆపరేషన్ అవసరంగా నిర్ధారించి వారిని అందరిని సూర్యాపేట లయన్స్ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, వాసవి మాత గుడి చైర్మన్ తేలుకుంట్ల జానయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మిర్యాల శ్రీనివాస్,కర్నాటి శ్రీనివాస్,తాడిశెట్టి వెంకన్న, మండల అధ్యక్షులు తడక మల్ల శ్రీధర్ కోశాధికారి దాచేపల్లి సంపత్, పట్టణ కార్యదర్శి వాస రాంబాబు, కోశాధికారి సోమారపు చంద్రుడు, యువజన సభ్యులు సాయితేజ శ్రవణ్, శివ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొత్త పాటి సతీష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంగు జానయ్య, జగదీశ్, రఘుమారెడ్డి,సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్లు పవన్, జానీ కో ఆర్డినేటర్ వీరేంద్ర చారి, పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన మండలంలోని కమ్మగూడ గ్రామానికి చెందిన యారనేని బీర్లమ్మకు రూ.50వేలు, మూడవత్ రాజు రూ.46వేలు, యారనేని రూ.21వేలు విలువ గల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు,కమ్మగూడ మాజీ సర్పంచ్ మారనేని ఉడదయ్య,మారనేని ప్రశాంత్,మండల నాయకులు యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలం, తుక్కాపురం గ్రామ సర్వే నెం. 113లో 1.20 గుంటల శ్మశానవాటికను రెండ్రోజుల కింద జేసీబీలతో పక్కన గల పట్టాదారు కంఠం దయాకర్, అతని కుమారుడు దినేష్ ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రిం అందజేసిన వారిలో జనగాం పాండు,మాజీ సర్పంచ్ పుట్ట వీరేష్, నోముల మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమాస సత్యనారాయణ, రాసాల మల్లేష్, ఏడుమేకల మహేష్, జనగాం మహేష్,ముంత సతీష్,రత్నపురం శ్రీనివాస్, కొల్లోజు వెంకటాచారి, జనగాం సత్తయ్య, నల్లమాస రవి, ఏలకొండ ప్రవీణ్ రెడ్డి, భువనగిరి నగేష్, రత్నాపురం వెంకటేష్, కోలా ఉ ప్పలమ్మ, రాళ్లబండి నర్సింహాచారి, ఎదునూరి వెంకయ్య, ఎదునూరి చంద్రపాల్, రత్నపురం స్వామి, గొప్పగాని భిక్షపతి, రాచకొండ కుమార్, జనగాం అశోక్, నల్లమాస వేణు, సంపంగి నర్సింహా, జనగాం యాదయ్య, ఎదునూరి రవి, నల్లమాస చంద్రయ్య, కాసాని వెంకటేష్,రాసాల రాజు, రొండ్ల నర్సింహా, ఇంద్రవెల్లి సత్యరాజు, రాసాల శ్రీశైలం, జనగాం రమేశ్ ఉన్నారు.

సివిల్ సప్లై హమాలీల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

సివిల్ సప్లై హమాలీల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి డిమాండ్ చేశారు. సివిల్ సప్లై ఎఫ్సీఐ గోదాం వద్ద హమాలీలు చేస్తున్న సమ్మెకు సిఐటియు మద్దతు తెలిపినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీల కూలీరెట్లు పెరుగుదలకు కమిషనర్ అంగీకరించి సంవత్సరం అవుతున్న ఇంతవరకు జీవో ఇవ్వలేదని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పెరిగిన కూలి రేట్ల జీవో ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వాలి కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు కల్పించాలన్నారు. వారు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే పెరిగిన రేట్ల జీవోను విడుదల చేసి హమాలి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డైద దేవయ్య, రామారావు సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ అధ్యక్షులు బాణాల అంజన్ రావు,బాలకృష్ణ, కొల వెంకటేశ్వర్లు, పాదిలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు స్పందించకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి పట్టణ పరిధిలో గల ప్రభుత్వ ఐటీఐ దగ్గర నేషనల్ హైవేపై అండర్‌పాస్ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రభుత్వం స్పందించకపోతే గ్రామాల ప్రజలందరితో కలెక్టర్ కార్యాలయం ముట్ట డిస్తామని అండర్‌పాస్ రోడ్డు సాధన కమిటీ కన్వీనర్ సిలివేరు ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పెంచికల్‌పహాడ్, రామ చంద్రపురం గ్రామాల్లో కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. భువనగిరి పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఐటీఐ దగ్గర హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి దాటి 40 గ్రామాల ప్రజలు పోయిరావడానికి ఇబ్బందులు జరుగుతున్నాయని, అనేకమంది ప్రాణాలు కోల్పో యారన్నారు. వెంటనే అండర్ పాస్ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ మందాడి సిద్ధారెడ్డి, కో-కన్వీనర్ సిల్వారు మధు, గ్రామ కో-కన్వీనర్ బి.రాములు, కో కన్వీనర్ ఉగ్గు వెంకటేష్, గ్రామ ప్రజలు యాదయ్య, జమదగ్ని, సామి, ఎట్టయ్య, ఉదయ్, రాజయ్య, ఎల్లయ్య, చంద్రమౌళి, వెంకటేష్, నగేశ్‌కుమార్, ఉపేందర్, ఎల్లయ్య, బాలయ్య లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్,కమ్యూనిస్టు పార్టీలకు చెందిన నాయకులు పిసాటి బాల్‌రెడ్డి, ఊదరి జంగయ్య,ఊదరి సోమయ్య, గుడ్డేటి యాదయ్య లు సోమవారం గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.వారికి కాంగ్రెస్ నాయకులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బత్తుల శ్రీహరి, మండల కోశాధికారి ఏనుగు రవీందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు రాచకొండభార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ కొంతం రామకృష్ణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, చెన్నోజు విజయచారి,ఊదరిస్వామి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరిగణేష్,యూత్ అధ్యక్షులు దాకోజీ సతీష్, వంగూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీ మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి సోమవారం, దాతరపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో రేపు లయన్స్ ఇంటర్నేషనల్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఫ్రీ మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు నియోజకవర్గం, మండల, గ్రామ ప్రజలకు లయన్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ లక్ష్మీనర్సింహ స్వామి ట్రెజరర్ బత్తిని రాజుగౌడ్ సోమవారం తెలిపారు.ఉచిత కళ్ళ పరీక్ష, ఆర్‌బీఎస్ చెకప్, జనరల్, డెంటల్, మందులు ఉంటాయని తెలిపారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బషీర్‌కు సన్మానం

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌గా నియామకమైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ బషీర్‌ను కోదాడ పండ్ల వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నో ఏళ్లుగా సేవకుడిగా పనిచేస్తున్నానని తనపై నమ్మకంతో పదవి ఇచ్చినా మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా పేదలకు తన శక్తి వంచన లేకుండా సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బషీర్ ను పలువురు అభినందిస్తూ శాలువాలు, పూల బొకేలు అందజేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పండ్ల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ షమీ, యూనియన్ సభ్యులు బాబా, ఇస్మాయిల్, సుభాని, సలీం, రవి, సలీమా, జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

● ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

నవతెలంగాణ-సూర్యాపేట



రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని ట్రాఫిక్ ఎస్సై సాయి రామ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రత నియమాలను సరిగా పాటించక పోవడం వల్లే తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఆదశలోనే విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయిలకు ఎదగాలని కోరారు. ఉన్నత స్థాయిలకు ఎదిగినప్పుడే అందరూ గౌరవిస్తారని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వాహన చోదుకులు డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లలో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. చలికాలంలో మంచు అధికం కారణంగా ఓవర్‌టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవి. విద్య సాగర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చంప్లా, పిఈటి రేహమతుల్ల, హెల్త్ సూపర్వైజర్ జానీ పాషా పాల్గొన్నారు.

గుండెపోటుతో యువతి మృతి

నవతలంగాణ-హుజూర్ నగర్



హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలోని 10 వార్డ్‌కు చెందిన యువతి చికాకోళ్ళ సాత్విక (19) సోమవారం షుగర్ లెవెల్స్ పెరిగి ఆ ప్రభావంతో హార్ట్‌ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. సాత్విక తండ్రి శ్రీనివాసాచారి తెలిపిన వివరాల మేరకు.. సాత్విక హైద్రాబాద్ నిజాం కళాశాలలో డిగ్రీ సెకండ్ ఇయర్ చూదువుతోందని, గత శనివారం ఫీవర్ వచ్చి బాగా నీరసంతో హుజూర్‌నగర్‌లో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఒకరోజు వైద్యం చేసినా ఏ మాత్రం మార్పు లేకపోవడంతో హైద్రాబాద్‌కు తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు చేసిన వైద్యులు బాడిలో షుగర్ లెవెల్స్ 700 వరకు పెరిగాయని రిపోర్ట్‌లో తేల్చారు. షుగర్ లెవెల్స్ పెరగడం ఆ ప్రభావంతో హార్ట్, కిడ్నీస్‌పై పడటంతో చికిత్స పొందుతూ సాత్విక మృతి చెందారు. చిన్న వయసులోనే సాత్విక మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. 10 వార్డ్ కౌన్సిలర్ గుండా ఫణి కుమారీ రాంరెడ్డి, జక్కుల నాగేశ్వర రావు, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, భాచిమంచి చంద్రం, దుగ్గి బ్రహ్మం, తాటి శేఖర్ రెడ్డి, పశ్య కోటిరెడ్డి, ధూళిపాళ శ్రీనివాస్, అరవింద్ రెడ్డి, ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం నాయకులు నివాళులు అర్పించారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమ్మెట ఇస్తారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రూ.10 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బండపల్లి సాగర్, వేంపల్లి కోటిరెడ్డి, బూడిద మల్లయ్య, శ్రీను, శ్రీరాములు, గుండాల దేవలింగం, బాలను, మధు, చంద్రు దండ సతీష్, జలంధర్ బండపల్లి మహేష్ పుల్సార్ బాలకృష్ణ, వంశీ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-చింతపల్లి



రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం మండలకేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని హైదరాబాద్-నాగార్జునసాగర్ హైవే పైన దేవులతండ గ్రామ శివారులో గల మూలమలుపు వద్ద కుర్మెడ్ గ్రామ వైపు వెళ్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న కారు కొట్టింది. దీంతో ఆటో డ్రైవర్ అయినా వురే శివ , ఆటలో ప్రయాణిస్తున్న మాడుగులపల్లి మండలం అందుగుల గ్రామానికి చెందిన బైకాని నరసింహ, బైకాని శివలకు తీవ్ర గాయాలయ్యాయి. కారు డ్రైవర్ తన కారును అక్కడే వదిలి పారిపోయాడు. ఆటో డ్రైవర్గా వురే శివ బాబాయి వురే కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మహిళలకు ఉన్న చట్టాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మహిళలకు చట్టాలపై అవగాహనా సదస్సును జిల్లా న్యాయసేవ అదికార సంస్థ , జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అద్వర్యములో సోమవారం జిల్లా సమాఖ్య కార్యాలయం నందు నిర్వహించారు. ఈసందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ కార్యదర్శి వి.మాధవి లత మాట్లాడారు. అందరికి సమానన్యాయం,సమాన అవకాశాలు, ఉచితంగా న్యాయ సలహాలు, స్త్రీలందరికీ, వికలాంగులకు, పారిశ్రామిక కార్మికులు, ఆర్థిక స్థోమత లేని వారు ఏవిధంగా న్యాయ సలహా పొందాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. పేదరికం నిర్మూలనకు గల వివిధ పథకాలు, ప్రజలకు పని కల్పించడం, ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, రోజ్ గార్ యోజన , ఇతర సామాజిక భద్రతా పథకాలపై అవగాహన కల్పించారు.మహిళలు పని ప్రదేశాలలో లైంగిక వేధింపులపై ఏవిధంగా స్పందించాలి? ఎక్కడ ఫిర్యాదు చేయాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అదికారి టి.నాగిరెడ్డి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు రేణుక, డీపీఎంలు, ఏపీఎంలు, మండల మహిళా సమాఖ్య అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అసోసియేషన్ నుండి వచ్చిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం పట్టణంలోని స్థానిక రంగా థియేటర్‌లో కోదాడ డివిజన్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఏపూరి సత్యరాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ సినిమాలకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమంలో ఎల్లవేళలా ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల అధ్యక్షులు బండ్ల దాసు, మునగాల అధ్యక్షులు నవీన్, కోదాడ ఉపాధ్యక్షులు జవ్వాజీ ప్రవీణ్ చౌదరి, సోమపొంగు గోపి, సాయి కిరణ్, శ్రీకాంత్ నరేష్ సట్టు సాయి వంశీ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

శాఖాహారంతో ఆరోగ్యానికి మేలు

నవతెలంగాణ-చిలుకూరు

శాఖాహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, జంతుబలి చేయవద్దని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో ధ్యాన మండలి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతిరోజు ధ్యానం చేయాలని సూచించారు. ధ్యానం వలన జ్ఞానం పెరుగుతుందన్నారు. ధ్యానం సర్వరోగ నివారిణి అన్నారు. మాంసాహారం తినవద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధ్యాన మండలి అధ్యక్షులు కాటేపల్లి శైలజ సభ్యులు రామ. సత్యనారాయణ రెడ్డి. వరలక్ష్మి. దొడ్డ పార్వతి. పొందూరి రమేష్. పొందూరి లక్ష్మి. సంక్రాంతి జయమ్మ. కోడారు పద్మ. పొందూరి ప్రభావతి. అలస కాని రాంబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి

- మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్దన

నవతెలంగాణ-వేములపల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని బుగ్గబావిగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు మహాలక్ష్మి,రైతు భరోసా, గృహ జ్యోతి,ఇందిరమ్మ ఇళ్లు,యువ వికాసం,చేయూత వంటి పథకాలను అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి ఏడాదవుతున్నా ఒకట్రెండు తప్ప ఏది అమలు చేయలేదన్నారు. రైతు భరోసా ఎకరానికి రూ. 15వేల విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమను రద్దు చేస్తున్నట్టు బహిరంగంగా ప్రకటించాలి

నవతెలంగాణ-రామన్నపేట

ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని ఆదాని గ్రూప్ అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేసినట్లు ప్రకటించాలని రామన్నపేట అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రజావాణి కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండీ రెహాన్, బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరు నర్సింహ, టీడీపీ మండల నాయకుడు



ఫజల్‌బేగ్ మాట్లాడారు.ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని ప్రజాభిప్రాయం సేకరణ పెడితే ఏకపక్షంగా ప్రజలంతా వ్యతిరేకించి 3 నెలలు గడిచినా ఇప్పటికి ప్రభుత్వవైఖరి ఏంటో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. అనుమతి లేకున్నా భారీ యంత్రాలతో పనులు ప్రారంభించేందుకు యాజమాన్యం ప్రయత్నం చేస్తుందని, అడ్డుకున్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని విమర్శించారు.పరిశ్రమను గుట్టుచప్పుడుగా పెట్టాలని ప్రయత్నం చేస్తే మరో లగచర్ల లాగా మహా ప్రజాపోరాటం తప్పదని హెచ్చరించారు.వెంటనే పరిశ్రమ రద్దును పబ్లిక్ డొమైన్‌లో పెట్టి బహిర్గతపరచాలని కోరారు.త కొమ్మాయిగూడెం వెళ్లే దారిలో ప్రతిపాదించిన నూతన కోర్టును కూడా మార్చేందుకు ప్రయత్నం జరుగుతుందని, ప్రజలు ఇబ్బంది పడే పడతారన్నారు. గతంలో రెవెన్యూ శాఖ ఇచ్చిన భూమిలోనే కోర్టు నిర్మాణం జరగాలని కోరారు. అఖిలపక్ష నాయకులు ఇచ్చిన వినతి పత్రానికి జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ పరిశ్రమపై కాలుష్య నియంత్రణ మండలి నుండి నివేదిక రాగానే బహిర్గత పరుస్తామని హామీ ఇచ్చారాని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, టీడీపీ మండలనాయకులు బండారు రమేశ్ పాల్గొన్నారు.

రైతు భరోసా ఎకరానికి రూ. 15 వేలు ఇవ్వాలి

- మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఎకరానికి రూ. 15 వేలు రైతు భరోసా ఇవ్వాలని మాజీ ఎంపీ,బి.ఆర్.యస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు.సోమవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ హామీని అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ తీరును ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. వానాకాలం పంట సీజన్‌లో రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధును ప్రభుత్వం ఎగ్గొట్టిందని మండిపడ్డారు. వానాకాలం పంట సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం అంటే మోసం చేయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే క్షమాపణ చెప్పి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతు బంధు ఇవ్వరని మాజీ సీఎం కేసీఆర్ ముందే చెప్పారన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నిజం చేశారన్నారు. రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, రుణమాఫీ చేసే వరకు, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బూర బాల సైదులు,గండూరి కృపాకర్, లవకుశ,మద్ది శ్రీనివాస్ యాదవ్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-మునగాల

క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వుండాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు.



సోమవారం కొక్కిరేణి గ్రామంలో వివేకానంద వైద్యశాల ఆవరణలో మహిళలకు క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాణాంతకమైన క్యాన్సర్ పట్ల ప్రజలు అవగాహన కలిగి వుండాలని సూచించారు. వైద్యుల సూచనలు సలహాలు పాటిస్తే వ్యాధిని మొదటి దశలోనే జయించవచ్చన్నారు. రోజు రోజుకు పెరుగు తున్న టెక్నాలజీలతో క్యాన్సర్ నయం అవుతాయని తెలిపారు. వ్యాధి ముదరక ముందే గుర్తించి చికిత్సలు తీసుకోవాలన్నారు. మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామం చేయాలన్నారు. ఆల్కహాల్, ధూమపానానికి దూరంగా వుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వలిగొండ అంజనేయులు, ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్, ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయ కులు నల్లపాటి శ్రీనివాస్, వుప్పు ల జానికి రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ వక్కంతుల ప్రభాకర్ పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్‌కు ఆదరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల



మండలంలో వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రికకు ఆదరణ పెరుగుతుందని ఆ పత్రిక సూర్యాపేట జిల్లా కన్వీనర్ రెడ్డిపల్లి శ్రీనయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్‌లో పోస్ట్ మాస్టర్ ని కలిసిన ఆయన ఈ పత్రిక యొక్క ప్రతి చందాదారునికి పత్రిక అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల కార్యదర్శి బి. అక్కయ్య బాబు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడాలని ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి కోరారు. ఆదివారం రాత్రి పట్టణంలోని హనుమాన్ పేట 22 వార్డులో పగిడిమర్రి పద్మా గోవింద చారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉత్తమ ముగ్గుల వేసిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండగల సంస్కృతీని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగలక్ష్మి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పాదిలా శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద యువజన మండలి నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామ వివేకానంద యువజన మండలి నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షునిగా కొల్లు వివేక్, ఉపాధ్యక్షునిగా పుట్ట రాజు, ప్రధాన కార్యదర్శిగా బుడిగె మహేశ్, కార్యదర్శులుగా చౌగొని రాజశేఖర్, కొప్పు చిన్న సందీప్, క్లబ్ ఇన్‌చార్జ్‌గా కొల్లు మణికంఠ, కోశాధికారిగా నర్సింగ్ లక్ష్మీనారాయణ, గౌరవ సలహాదారులుగా బెజవాడ లక్ష్మీనారాయణ, కోటగిరి రాధా కృష్ణ, పుట్ట జాని, పుట్ట సందీప్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో యువజన మండలి మాజీ అధ్యక్షులు కొప్పు సతీష్, పుట్ట సాయి, కొల్లు సైదులు, బెజవాడ నరేశ్, బుడిగె సోమేశ్వర్, మునుగోటి నవీన్, యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఎంజీయూ లా సెమిస్టర్ ఫలితాలు విడుదల

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం లా ఐదేండ్ల పదవ సెమిస్టర్ రెగ్యులర్, 5 ,6, 7, 8 ,9 సెమిస్టర్ల బ్యాక్లాగ్ ఫలితాలను, మూడు సంవత్సరాల లా డిగ్రీ ఆరవ సెమిస్టర్ బ్యాక్లాగ్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు సి ఓ ఈ డా.ఉపేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలను విశ్వ విద్యాలయ వెబ్‌సైట్‌లో పొందు పరిచినట్లు తెలిపారు.

IN THE COURT OF THEHON'BLE III ADDL. DISTRICT JUDGE (M.A.C.T.) AT KARIMNAGAR.
O.P. NO ; 03 OF 2022.

Between:
.. Petitioner
Md. Shakeer Mohinuddin.
AND:
Kanukanti Venkateshwarlu and others.
..Respondent.

To
1. **Kanukanti Venkateshwarlu** s/o Kanukanti Rao, age 43 yrs, occ; Driver of lorry bearing no: AP. 16-TY-8276 r/o Nandigama village and Mandal of Krishna District, Andhra Pradesh.

2. **Markapudi Bhaskar** Rao s/o Venkat Ratham, age 48 yrs, Owner of lorry No; AP. 16-TY-8276 r/o H,No: 2-145/A, Lingalapudi v/o Nandigama Mandal, Krishna Dist.

The petitioner has filed this petition claiming compensation against you and the said petition stand **posted on 22-01-2025** in the above Hon'ble Court for your appearance and counter

You are therefore called upon to appear before the court on the said date **at 10:30 Hrs.** in person or through advocate duly instructed and file your counter and if you do not appear on the said date the case will be heard and determined in your absence.

//By order//
Sd/-
S.PRASAD
ADVOCATE FOR PETITIONER
KARIMNAGAR
Cell: 8309789564

కోర్టు నోటీసు
మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు సూర్యాపేట
ఓ.ఎస్. నెం. 270 ఆఫ్ 2023

మధ్యలో:
సరికొండ హిమబిందు
... పిటీషనర్/ ప్లేన్‌టిఫ్
మరియు
1) కన్నెకంటి ప్రభాకరాచారి,
2) కన్నె కంటి పాండురంగాచారి.
... రెస్పాండెంట్/ డిఫెండెంట్

టూ రెస్పాండెంట్
1) కన్నె కంటి ప్రభాకరా చారి తండ్రి రాజయ్య, వయసు 40 సంవత్సరాలు, వృత్తి ప్రైవేటు ఉద్యోగి, అడ్రస్: ఇంటి నెంబరు 4- 20, శ్రీ సాయి నర్సరీ పక్కన, జనగాం రోడ్ సూర్యాపేట పట్టణము. మరియు జిల్లా. పిన్ నెంబర్ 508 213
2) కన్నెకంటి పాండురంగ చారి తండ్రి రాజయ్య వయసు 43 సంవత్సరాలు, వృత్తి స్వర్ణకారుడు, అడ్రస్: ఇంటి నెంబరు 1-6-141/48 శ్రీరాంనగర్ కాలనీ, సూర్యాపేట పట్టణము మరియు జిల్లా. పిన్ 508 213

పై కేసులో పిటిషనర్ ఆర్డర్ 22 రూల్ 3 రెడ్‌విత్ 151 ఆఫ్ సిపిసి కింద పిటిషన్ వేసినారు. మీరు కోర్టు ద్వారా పంపిన నోటీసులు ముట్టలేదు. కావున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ నోటీసులు ప్రచురించబడినది. కోర్టు **వాయిదా తేదీ : 12/02/2025** కలదు. మీరు ఆ తేదీ రోజు ఉదయం 10:30 గంటలకు మీరు గాని, మీ న్యాయవాది ద్వారా హాజరై మీకు అభ్యంతరములు ఉన్నచో తెలియజేయగలరు. లేనియెడల కోర్టు వారు మీకు పరోక్షంగా తీర్పు ఇవ్వగలరు.

కోర్టు వాయిదా తేదీ 12/02/ 2025
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
ఎండి అబ్దుల్ లతీఫ్,
కే రఘురామయ్య,
న్యాయవాదులు,
సూర్యాపేట.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా! మా క్లయింట్ అయిన శ్రీమతి బ్రహ్మాండ్లపల్లి లక్ష్మీ చైతన్య తండ్రి వెంకటేశ్వర్లు వయస్సు : 36సం. వృత్తి : కాంట్రాక్ట్ ఉద్యోగి, బాలాజీనగర్ సూర్యాపేట గారి సూచనల మేరకు ఈ బహిరంగ ప్రకటన ఇవ్వనైనది. ఈ క్రింది షెడ్యూలులోని ఆస్తి దస్తావేజు ఫొటో కాపీల (జిరాక్స్) తీయించుకొని పిల్లలమర్రి ప్లాటు వద్ద నుండి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద వెహికిల్‌పై వచ్చుచుండగా దారిలో ఎక్కడో పోయినవి అని తెలిపినాడు. అట్టి దస్తావేజుల నంబర్లు : 1). 3290/1996 2) 3292/1996 3) 7789/2014 ది. 27-12-2024 రోజున పోయినవి అని తెల్పినాడు.

మా క్లయింటు పై రిజిస్టరు దస్తావేజులను ఎటువంటి ప్రభుత్వరంగ బ్యాంకులో గాని,ప్రయివేటు రంగ బ్యాంకులలో గాని, వ్యక్తుల దగ్గర గానీ తనఖా పెట్టలేదు మరియు సదరు దస్తావేజులపై ఎటువంటి సివిల్ కేసులు గానీ లేవు. కావునా ఈ ప్రకటనలో తెలిపిన షెడ్యూలు భూమి గాని ఎవరికైనను ఏమైన క్రయములుగాని ఇతర లావాదేవీలు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) రోజులలో అభ్యంతరములు ఉన్నచో తెలియజేయగలరు. లేని యెడల తదుపరి అభ్యంతరములు తెలిపిన చెల్లనేరవు.

షెడ్యూలు ఆస్తి వివరములు
ఆస్తి వివరము : జిల్లా రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్ రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్ డిక్షన్‌లోను, జిల్లా పరిషత్ సూర్యాపేట, సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని (పాత మండల పరిషత్తు సూర్యాపేట, పాత గ్రామ పంచాయతీ రాయినిగూడెం) రెవిన్యూ గ్రామము పిల్లలమర్రి శివారులో సర్వే నెంబరు 741లో ప్లాటు నెం. 2 గల దాని విస్తీర్ణము 86.00 చ.గజముల స్థలమునకు సరియగు 71.90 చ.మీటర్లు గల స్థలము సూర్యాపేట టూ హైదరాబాద్ జాతీయ రహదారి నెంబరు 65నకు యుండి ఈ దిగువ హద్దులు కలిగియున్నది.

హద్దులు :-
ఉత్తరం : 30 అడుగుల రోడ్డు
దక్షిణము : 200 అడుగుల జాతీయ రహదారి నెం.65
తూర్పు : ప్లాటు నెంబరు 3
పడమర : కందిమళ్ల మధుసూదన్ గారి ప్లాటు నెం.1

ఎం. ఈశ్వర్‌కుమార్,
అడ్వకేట్, సూర్యాపేట,
సెల్ : 9848198660

రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కే విజయ అవకాశాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని అని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, యాదగిరిగుట్ట పీఏసీఎస్ డైరెక్టర్ యేమాల ఏలేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందిస్తూ, సాగునీటితో నియోజకవర్గంలో దాదాపు 120 చెరువులు నింపి అపర భగీరథునిగా ప్రజల మనసులో చోటు సంపాదించుకున్నారన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీతో రైతు ప్రభుత్వం గా నిలిచిందన్నారు. కాంగ్రెస్ మండలంలోని గ్రామాలలో అన్ని సర్పంచ్ స్థానాలను, మాసాయిపేట గ్రామ సర్పంచ్, వార్డు స్థానాలను కనీసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలివ్వాలి



నవతెలంగాణ-చింతపల్లి

గ్రామ సభల ద్వారా వ్యవసాయ కార్మికులందర్నీ ఎంపిక చేసి రూ.12000 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాల పెళ్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలం కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ 100 రోజులు పని పొందిన వారికే 12000 ఈ పథకాన్ని ఎంపిక చేయబోతున్నట్లు తెలుస్తుందని ఇది సరికాదన్నారు. ఉపాధి హామీ సంబంధం లేకుండా వ్యవసాయ కార్మికులకు రూ.12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఉడుగుంట్ల రాములు,ఆర్ సత్యనారాయణ పోతురాజు శ్రీశైలం గిన్నెల శీను శ్రీకాంత్ నరేష్ యాదమ్మ పాల్గొన్నారు.

చౌటుప్పల్ అభివృద్ధే లక్ష్యం

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం పట్టణకేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయం నుండి వలిగొండ రోడ్డు వరకు ఉన్న లింకు రోడ్డును, బీటీ రోడ్డు నిర్మాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో బీటీ రోడ్డుగా ఏర్పాటుచేసినట్టు తెలిపారు. ఈ లింకు రోడ్డు ద్వారా లింగారెడ్డిగూడెం, తాళ్లసింగారం, లింగోజిగూడెం గ్రామాలకు వెళ్లేందుకు ప్రధాన రహదారిగా ఉపయోగపడుతందన్నారు. 50 ఏళ్ల నుండి నెరవేరని ఈ రోడ్డు బీటీ రోడ్డుగా ఏర్పాటుచేయడం పట్ల ప్రజలు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షులు నర్సింహాగౌడ్, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, హనుమంతరెడ్డి, గోశిక రవి, నర్సింహా, చెరుకు లింగస్వామి, చిలివేరు శ్రీశైలం, గుర్రం వెంకటేశం, సతీశ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE : AT RAMANNAPET
E.A.NO. 06 OF 2023
IN
E.P.NO. 19 OF 2022
IN
O.S.No. 1212 OF 2016
BETWEEN:
Mohd.Hussain
...petitioner/Decree Holder
AND
Mekala Mahender Reddy (Died) his Lr's 2 and 3
....Respondents/proposed judgement Debtors

NOTICE

1. Mekala Padma W/o. Mahender Reddy, Aged about 32 years, Occu: House hold
2. Mekala Saritha D/o. Mahender Reddy, Aged about 10 years, Minor

Judgment debtor No.3 is minor represented by her natural mother and guardian Mekala Padma, the judgment debtor No.1 herein, Both are R/o. Narsanna Kunta, Ramalingampally Village and Post, Mandal: Bhoodan Pochampally, Dist. Yadadri Bhongir.

....Respondents/proposed judgement Debtors 2 & 3

Please take notice that the above named petitioner/ Decree Holder filed the above EP for Recovery of Money against the above named Respondents/ judgment Debtors. In the said EP the petitioners/ DHr filed above E.A.No. 06/2023 for brought the respondents/ JDr's No. 2 & 3 are Lr's of deceased Respondent/ JDR's No.1 and the above E.A posted to 24-01-2025 for your appearance. In spite of this notice if you the above named respondents/ proposed JDr's 2 & 3 fails to appear before the above said court on 24-01-2025 at 10:30 Am either in person are through an advocate you will be set ex-parte and the Hon'ble Court will be passed appropriate Orders

(By order of the court)
Sd/-
Ch. Narendra Prasad,
P. Sreedhar, Kistaiah,
N. Mahender, M. Sreelatha.
Advocates, Bhongir
Cell no. 9247121003

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
File No. A.A/C.F/No. MNL / NLG/ 15 OF 2017

Between:-
Shriram chits (India) private limited. kodad branch, Rep. By its Jr.Manager (Legal) M.Nagi Reddy, S/o: M.Srinivasa Reddy, Age: 38 years, R/o: Nalgonda Town and Dist
..... Disputant.
And
1) Ravinder Reddy Lankela, S/o. Pattabhireddy, Age: 55 Years, Occ: Business., R/o. H.No: 12-143/5/ B,SRPT Road, kodad suryapet Dist, Pin Code:508206.
2) Narasimha rao Vallepu, S/o. Veeraiah, Age:56 Years, Occ: Business., R/o. H.No: 11-145/50, Ambethkar Colony, Nalgonda town and Dist, Pin Code:508001.
3) Srinivas Vemula, S/o. Kannaiah, Age: 53 Years, Occ: Business., R/o. Sai Srinivasa Tractor, Mechanical show room,kodad mandal suryapet dist Pin Code:508206.
.....Defendants/Opponents/Respondents.

Whereas the above name disputant filed the dispute against all the opponents for non-payment of subscription U/s of chit fund act, 1982.you are hereby required to appear before the deputy register of chit /arbitration nalgonda in person or by pleader duly on 22-01-2025 at 11.00 A.M.at district register office municipal complex, nalgonda as to show cause why this application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time no counter is filed, the case will be disposed off in its merits as exparte.

//By order the Dy. Register of Chits / Arbitration ,Nalgonda Town & dist //
DEPUTY RGISTRACHITS/ARBITRATOR NALGONDA DISTRICT
DISTRICT REGISTRAR OFFICE
MUNICIPAL COMPLEX NALGONDA

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పాఠశాలలో చదువుకునేటువంటి విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు నాయక్ అన్నారు. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగినటువంటి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి భూతరాజు సాయి వర్షిత్ సేంద్రీయ ఎరువులు అనే అంశం పైన జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థి సాయి వర్షిత్‌ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమలో ఉన్న సృజనాత్మక శక్తిని పెంపొందించుకొని కొత్త ప్రయోగాల పైన ప్రయోగం చేస్తూ బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. విద్యార్థిని అభినందించిన వారిలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. జనార్ధన్ రెడ్డి, గైడ్ టీచర్లు ఆర్. నరసింహ, కె. శ్రీనివాసులు, భాను ప్రకాష్, బి. అంజయ్య, అనురాధ, భాను నాయక్, సరస్వతి, బాలాజీ, శ్రీనివాసాచారి, అశోక్ కుమార్, నీరజ, శివ ప్రసాద్ రెడ్డి, నాగార్జున, సైదులు, శ్రీదేవి, నజీరుద్దీన్ తదితర ఉపాధ్యాయులుఉన్నారు.



ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనం నిర్మించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-చండూరు

మండలంలోని నేర్మట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనం నిర్మించాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర్మట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనం లేక పోవడం వల్లన గ్రామపంచాయతీ భవనంలోనే నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామానికి నాలుగు గ్రామాల ప్రజలైన ధోని పాముల, జోగి గూడెం, తిమ్మారెడ్డి గూడెం, తుమ్మల పల్లి గ్రామాల ప్రజలునేర్మట గ్రామానికి వస్తారని, ఈ గ్రామంలోని సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోసిపిఎం నాయకులు ఈరటి వెంకన్న, బల్లెం స్వామి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు

- మాజీ ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య
- మల్లాపురంలో అయ్యప్ప స్వామి ఇరుముడి, శబరియాత్ర , అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ప్రజలకు ఎల్లప్పుడూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉంటాయని మాజీ ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య అన్నారు.సోమవారం యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గురుస్వాములు ఎర్ర ఐలయ్య, శిఖ రవి, రంగ శ్రీను, కర్రె చిన్నోళ్ల మల్లేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి మహాపడి పూజ కార్యక్రమంలో కర్రె విజయ వీరయ్య పాల్గొన్నారు.అనంతరం 41రోజులు మండల దీక్ష చేసిన అయ్యప్ప స్వాముల ఇరుముడి, శబరిమల యాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. తన సొంత నిధులతో సుమారు రూ.60 వేలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అయ్యప్ప నామస్మరణ చేస్తూ మాజీ ఎంపీటీసీ దంపతులు కర్రె విజయ వీరయ్యదంపతులు అన్నప్రసాదం వడ్డించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఊరిలో కూడా దివ్యంగా ఉండాలని కఠినమైన దీక్ష చేస్తూ స్వామివారిని చేరుకోవడానికి పెద్ద మహా పడిపూజ చేసి ఇక్కడి నుండి మనందరి ద్వారా శబరిమలై కొండలు ఎక్కడానికి పోతున్న అయ్యప్ప స్వాములకు స్వామి శరణం స్వామి శరణం స్వామి నామస్మరణయే ముఖ్యంగా, స్వామి ఆశీస్సులే ముఖ్యంగా 41 రోజులు కఠినమైన దీక్ష చేసిన స్వాములందరిలో కూడా మనం అయ్యప్పను చూసుకోవాలన్నారు. స్వాములు అందరికీ కూడా అయ్యప్ప ఆశీస్సులు ఉంటాయన్నారు.ఇంత పెద్ద గ్రామంలో పట్టణ వాతావరణం ఏ ఇంట్లో చూసినా అయ్యప్ప నామస్మరణ, ఏ ఇంట్లో చూసినా అయ్యప్ప భజన కనిపిస్తుందని తెలిపారు. అయ్యప్ప ఆశీస్సులు యాదగిరిగుట్ట మండలం ప్రజలకు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఇరానీ టీ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని 100 పడకల ఆసుపత్రికి ఎదురుగా పాలెం గ్రామానికి చెందిన బోయపల్లి నరేష్ నూతనంగా ఏర్పాటుచేసిన ఇరానీ చాయ్‌షాపును నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
File No. A.A/C.F/No. MNL / NLG/ 357 OF 2024

Between:-
Shriram chits (India) private limited. kodad branch, Rep. By its Jr.Manager (Legal) M.Nagi Reddy, S/o: M.Srinivasa Reddy, Age: 38 years, R/o: Nalgonda Town and Dist
..... Disputant.
And
1).Bachalakuri Pullamma, W/o: Balaiah, DOB: 01.01.1981, Occ: House Wife,. R/o. H.No: 1-13/14, Kotireddy Gaari Street, Kodad mandal, Suryapet Dist, Pin Code: 508206.
2).Busi Malllaiah, S/o: Kotaiah, DOB: 10.07.1985, Occ: Police Constable, P.S Kushumanchi Mandal, Khammam Dist., R/o. H.No: 3-93/1, Mudigonda Village, peddamandava, Khammam town and Dist, Pin Code:508169.
3).Pathakoti Rama Rao, S/o: Venkateshwarlu, DOB: 20.07.1991, Occ: Artisan GR-III Civil/OMC /DIV/KHAMMAM, O/o.Transmission Corporation Of Telangana Limited Khammamm Dist., R/o. H.No: 8-3-228/678/s/1768, Sri Ram Nagar Yousufguda Khairatabad Hyderabad, Pin Code:500045.
4).Bachalakuri Balaiah, S/o: Veeraiah, DOB: 01.01.1977, Occ: Municipality Kodad, Suryapet Dist., R/o. H.No: 1-13/14, Kotireddy Gaari Street, Kodad mandal, Suryapet Dist, Pin Code:508206.
.....Defendants/Opponents/Respondents.

Whereas the above name disputant filed the dispute against all the opponents for non-payment of subscription U/s of chit fund act, 1982.you are hereby required to appear before the deputy register of chit /arbitration nalgonda in person or by pleader duly on 22-01-2025 at 11.00 A.M.at district register office municipal complex, nalgonda as to show cause why this application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time no counter is filed, the case will be disposed off in its merits as exparte.

//By order the Dy. Register of Chits / Arbitration ,Nalgonda Town & dist //
DEPUTY RGISTRACHITS/ARBITRATOR NALGONDA DISTRICT
DISTRICT REGISTRAR OFFICE
MUNICIPAL COMPLEX NALGONDA

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
File No. A.A/C.F/No. MNL / NLG/ 356 OF 2024

Between:-
Shriram chits (India) private limited. kodad branch, Rep. By its Jr.Manager (Legal) M.Nagi Reddy, S/o: M.Srinivasa Reddy, Age: 38 years, R/o: Nalgonda Town and Dist
..... Disputant.
And
1.Mrs. Narakula Sunitha, W/o: Srinivasa Rao, DOB: 01-01-1989, Occ: Business Dairy Form in Mellachervu Mandal Suryapet Dist., R/o: H.No. 4-7/5/1, Mellachervu Mandal Suryapet Dist, Pin Code:508246
2.Mr.Peddi Satyanarayana, S/o: Subba Rao, DOB: 05-07-1969, Occ: Fitter In Suvarna Cements., R/o: H.No: D/18, Suvarna Cements, Mellachervu Mandal, Suryapet Dist, Pin Code:508246
3.Mr.Samunuri. Hanumantha Raju, S/o: Venkata Rama Raju, DOB: 05-06-1977, Occ: Turner and Fitter in Suvarna Cements., R/o: H.No. D/7 Suvarna Cements, Mellachervu Mandal, Suryapet Dist, Pin Code: 508246
4.Mr.Dharavath. Venkateshwarlu, S/o: Matiki, DOB: 01-01-1981, Occ: SR Fabricator -Mechanical in Maha Cement., R/o: H.No. 5-108, Pedda Badi Bazar Revur Village, Mellachervu mandal suryapet Dist, Pin Code:508246
5.Mr.Narakula Srinivasa Rao, S/o: Venkateshwarlu, DOB:01-03-1972, Occ: J.E - Mechanical in Suvarna Cements., R/o: H.No. 4-7/5/1, Mellachervu Mandal Suryapet Dist, Pin Code: 508246
6.Mr.Konkapaka. Shiva Vishnu Vardhan Sharma, S/o: Venkateswara Sharma, DOB: 12-03-1975, Occ: Archakulu, Sri Swayambhu shambhulingeshwara devastanam Mellachervu Mandal, Suryapet Dist., R/o: H.No.4-67/1 Near Shivalayam Mellachervu Mandal, Suryapet Dist, Pin Code:508246
.....Defendants/Opponents/Respondents.

Whereas the above name disputant filed the dispute against all the opponents for non-payment of subscription U/s of chit fund act, 1982.you are hereby required to appear before the deputy register of chit /arbitration nalgonda in person or by pleader duly on 22-01-2025 at 11.00 A.M.at district register office municipal complex, nalgonda as to show cause why this application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time no counter is filed, the case will be disposed off in its merits as exparte.

//By order the Dy. Register of Chits / Arbitration ,Nalgonda Town & dist //
DEPUTY RGISTRACHITS/ARBITRATORNALGONDA DISTRICT
DISTRICT REGISTRAR OFFICE
MUNICIPAL COMPLEX NALGONDA

దీర్ఘకాలిక దోపిడీ వ్యవస్థను నిర్మూలిస్తాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కార్పొరేట్ దీర్ఘకాలిక దోపిడీ వ్యవస్థను నిర్మూలిస్తామని సీపీఐఎంఎల్ న్యూ డెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, అధికార ప్రతినిధి జేవీ చలపతిరావు అన్నారు.



ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ఆదివారం రాత్రి కట్టా న(ర్సన్న)ర్సింహారెడ్డి 36వ వర్థంతి సభ నిర్వహించారు. సభకు ముందు గ్రామంలో ఎర్ర జండాలతో భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించారు.కట్టా నర్సింహారెడ్డి స్మారక స్థూపం వద్ద ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి జెండాను ఎగురవేశారు.విగ్రహానికి జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, పార్టీ నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కట్టా నర్సింహారెడ్డి అంటే ఒక నక్సల్బరీ, శ్రీకాకుళం, తెలంగాణ సాయుధ రైతాంగ స్ఫూర్తితో పని చేశారన్నారు.సీపీఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కె.గోవర్ధన్, పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్యలు మాట్లాడుతూ,కేంద్రంలో మోడీ బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో దేశంలో మారణహోమం సృష్టించి ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తుందని ఆరోపించారు సభకు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమొక్రసీ గ్రామ కమిటీ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి జీవిత సహచరి కట్టా అరుణ,పార్టీ, ప్రజాసంఘాల నాయకులు ఇక్కిరి సహదేవ్, బేజాడికుమార్,ఆర్.సీత,కల్లెపు అడవయ్య, గడ్డం నాగరాజు, మామిడాల సోమయ్య,కొత్త పేట వీరమల్లు, కల్లెపు శంకర్,సురేష్, చిర బోయిన రాజయ్య, యెలగందుల సిద్దులు, ఇక్కిరి సిద్దులు, బర్మాబాబు, ఒగ్గు మల్లయ్య ,రాచకొండ ఉదయ్, జాలపు భిక్షం రెడ్డి, కూకట్ల భిక్ష పతి, కల్లెపు నరసింహులు, కల్లెపు చంద్రయ్య, ఇక్కిరి నర్సింహులు, నల్ల నర్సింగరావు, ఇక్కిరి సంపత్, తమ్మడి అంజయ్య, ఐల యాకయ్య, చిరబోయిన కొమురయ్య మామిడాల బాల మల్లేష్ ఎర్ర మల్లేష్ పాకాల నరేష్ కొమ్మిడి గోపాల్ రెడ్డి, గోవిందు పరమేష్, వంగాల మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో సోమవారంతహసీల్దార్ కార్యాలయం వద్ద ఎన్నికల ముందు కాంగ్రెస్ చేసిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎగిడి సంపత్, కామిటికారి కృష్ణ, వడ్డేమాన్ నరేందర్. కళ్లెంరాజు,బందెలసుభాష్, కంతులశంకర్, బైరి మహేందర్‌గౌడ్,వెలగల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో బెల్ట్ షాపులను తొలగించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గ్రామాలలో బెల్ట్ షాపులను తొలగించాలని కోరుతూ ములాయంసింగ్ యాదవ్ యూత్ బీ గ్రేడ్ రాష్ట్ర అధ్యక్షులు మేకల బాలుయాదవ్ అదనపు కలెక్టర్ గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మద్యం అమ్మకాలు ఏరులై పారుతోందన్నారు.ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే దర్శనమిస్తున్నాయన్నారు.ప్రజలు, పాఠశాల, కాలేజీ విద్యార్థులు నిరంతరం చిన్న వయస్సులో మత్తులో ఊగుతూ విచక్షణారహితంగా ఎక్కడపడితే అక్కడ తాగుతున్నారని ఆరోపించారు.ప్రజలు ఇబ్బందుల దృష్ట్యా గ్రామాలలో బెల్ట్ షాపులను తొలగించాలని కోరారు.

హమాలీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సివిల్ సప్లయి హమాలీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్ అన్నారు. సోమవారం పెంచిన కూలిరేట్ల జీఓను విడుదల చేయాలని (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా 6వ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న హమాలీలు, స్వీపర్లు తరలొచ్చి ర్యాలీ, ధర్నా నిర్వహించారు. కొద్దిసేపు కలెక్టర్ వద్ద ఘర్షణ వాతావరణం నెలకొంది.అనంతరం అదనపు కలెక్టర్ వీరారెడ్డికి, సివిల్ సప్లయి డీఎం జగదీష్‌కుమార్‌లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాములు , ఇమ్రాన్ మాట్లాడుతూ 4.10.2024 నాడు సివిల్ సప్లయి కమిషనర్ కార్మికులతో ఒప్పుకున్న ప్రకారం జీఓ అమలు చేయక పోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గొరిగే నర్సింహా, నాయకులు గౌరవంతుల శ్రీనివాస్, పురుగుల రవి, బోదుల యాదయ్య, ముదిగొండ బస్వయ్య, చొప్పరి సత్తయ్య, శంకరయ్య, పిన్నం జగన్, ముడుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి, కిష్టయ్య, పరశురాములు, రాజు, స్వామి, నర్సింహా, నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ పాల్గొన్నారు.

8న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నర్సాపూర్‌లో వైఎన్ కాలేజీ నర్సాపూర్‌లో ఫిబ్రవరి 3నుండి9 వరకు నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరానికి-2025కు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల ఎంపికకు సంబంధించిన ఎంజీయూ పరిధిలోని డిగ్రీ జూనియర్ కళాశాలలు ,పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల నుంచి వాలంటీర్ల ఎంపికలు ఈ నెల 8వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని జాతీయ సమన్వయకర్త డాక్టర్ పసుపుల మద్దిలేటి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలో కమ్యూనికేషన్ స్కిల్స్ ఇంగ్లీష్ హిందీ నాయకత్వ లక్షణాలు కల్చరల్ అంశాలలో ప్రతిభ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన ముగ్గురు బాలురు , ఇద్దరు బాలికలను జాతీయ సమైక్యత శిబిరానికి పంపించనున్నట్టు తెలిపారు.

గుడిబండ ఉర్సు మత సామరస్యానికి ప్రతీక

- మండు వేసవిలో సైతం ఎండిపోని కొలను
- ఘనంగా ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు



నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గుడిబండ కాగజ్ నగర్‌లో జరిగే ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి. పేదల పాలిట పెన్నిధిగా పేరుగాంచిన హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ ఉరుసు ఉత్సవాలు సోమవారం ప్రారంభమైనాయి. గరీబ్ నవాజ్ అనగా పేదల కోర్కెలను తీర్చే వాడు అని అర్థం పేదల పెన్నిధిగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్(ర)అజ్మీరీ ని వేడుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని నమ్మకం ప్రజల్లో బలంగా ఉంది. అందుకే ఇక్కడికి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఉత్తర భారతదేశంలో ఉన్న రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో గల దర్గాకు వెళ్ళలేని వారు అతని కృపకు పాత్రులయ్యేందుకు దక్షిణ భారత అజ్మీర్‌గా పేరుగాంచిన గుడిబండ ఖాజానగర్ దర్గా ఉరుసు ఉత్సవాలకు వస్తుంటారని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇక్కడ ప్రార్థనలు జరిపితే సంతాన ప్రాప్తి కలుగుతుందని సమస్యల నుంచి విముక్తి లభిస్తుందని మంచి జరుగుతుందని విశ్వాసం ప్రజల్లో బలంగా ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో ఇస్లాం వ్యాప్తికి విశేష కృషి చేసి రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జ్యోతిర్మయమైన హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్(ర) వారి దివ్య ప్రబోధాలు ఆధ్యాత్మిక చింతనలు ఇస్లాం ధర్మాలు ప్రబోధించుటకు హజ్రత్ దిలావర్ అలీ వస్పీ షా తన గురువైన హజ్రత్ సర్పరాజ్ అలీ ఆశీర్వాదంతో గుడిబండలోని గట్టుపై ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

మండు వేసవిలోనూ ఎండిపోని కొలను

దర్గా వద్ద రాళ్ల మధ్య ఉన్న కొలను మండు వేసవిలో సైతం ఎండిపోకుండా నిత్యం నీటితో కళకళలాడుతూ ఉంటుంది. నీళ్లు దొరకడమే గగనం అయ్యే పరిస్థితుల్లో రాళ్ల మధ్య ఉన్న కొలను నీటితో నిండి ఉండడం ఇక్కడి ప్రత్యేకత ఈ కొలనులో స్నానాలు ఆచరిస్తే పాప ప్రక్షాళన జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తారు.

ఖవ్వాలితో భక్తులు తన్మయత్వం

ఉరుసు పెద్దలు తమ భక్తి ప్రపత్తులను చాటుకోవడానికి దోహదపడటంగాక గంధం, ఉరుసు ఉత్సవాల్లో భాగంగా రాత్రి నిర్వహించే ఖవ్వాలితో భక్తులు భక్తి భావంతో తన్మయత్వానికి లోనవుతారు. ప్రదర్శనకు వరంగల్, హైదరాబాద్ నుంచి ప్రత్యేక బృందాలు హాజరై భక్తులను ఉర్రూతలూగిస్తారు. అంతేగాక గంధం ఊరేగింపు ప్రారంభ సమయంలో చేసే విన్యాసాలు ఒళ్ళు గగుర్పొడిచేలా ఉంటాయి. హజ్రత్ దిలావర్ అలీ వస్సిషా వారి మనుమలు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఆసిఫ్ అలీ ఆధ్వర్యంలో ఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తారు భక్తులకు అన్నదానం చేస్తారు. అన్నదాన కార్యక్రమంలో పలువురు నాయకులు పాలు పంచుకుంటారు.



దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

జిల్లా నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. సోమవారం ఆయన కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి ప్రజల నుంచి 48 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ శాఖ 35, జిల్లా పంచాయతీ శాఖ 6, హౌసింగ్ 3,మున్సిపాలిటీ, రోడ్లు, భవనాలు ఎక్సైజ్, పరిశ్రమలు ఒక్కొక్కటి చొప్పున వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకులు వల్లంల సంతోష్ యాదవ్ తండ్రి లక్ష్మయ్య శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి బాధితుని పరామర్శించి సంతోష్ యాదవ్‌కు ధైర్యం చెప్పి,తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు. ఆయన వెంట మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ ముద్దం శ్రీనివాస్,వనపర్తి వెంకటయ్య,మెరుగు మురళి ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాజపేట

టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్‌ను సోమవారం తహసీల్దార్ మల్యాల దామోదర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.నాగవేణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రాపోలు మధుసూదన్, జూల మహేందర్, ఉపాధ్యక్షులు రామకృష్ణ, కోశాధికారి అఖిల్ , సీనియర్ నాయకులు లెనిన్, మహిపాల్‌రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జూకంటి కరుణాకర్, మండల కార్యవర్గ సభ్యులు చింతకింది శ్రీనివాస్, నరేష్,రాజపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెంచీల బహూకరణ

మునగాల : మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చిల్లంచర్ల హరికిషన్ జ్ఞాపకార్థం సోమవారం మిత్ర మండలి సహకారంతో రూ.20 వేల విలువైన సిమెంటు బెంచీలను బహుకరించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం అండర్ పాస్ బ్రిడ్జి వద్ద బెంచి లను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మున గాల సింగిల్ విండో చైర్మన్ కంది బండ సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్ర భాకర్,అనసూర్య,చిల్లంచర్ల సా యి,కాసర్ల రంగారావు పాల్గొన్నారు.



తెలుగులో పరీక్ష, మూల్యాంకనంపై శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ, జాతీయ పరీక్ష కేంద్రం, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజెస్ మైసూరు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగులో పరీక్ష , మూల్యాంకనం , ప్రశ్నాంశ రచన పద్ధతిపై ఉమ్మడి జిల్లా కళాశాల , ఉన్నత పాఠశాలల తెలుగు అధ్యాపకులకు ఆరు రోజుల శిక్షణాకార్యక్రమాన్ని సోమవారం ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన ప్రశ్నావళి రూపకల్పన , మూల్యాంకనం ఉన్నత విద్యలో అత్యంత కీలకమన్నారు. హెచ్‌సియు విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ఉమామహేశ్వర్ రావు మాట్లాడుతూ బడి పలుకుల భాషకు- పలుకుబడుల భాషకు అంతరాలు చేరిగిరినప్పుడే భాషోదయం అని అన్నారు. బోళ్ల నారాయణరెడ్డి పరీక్ష మూల్యాంకనం ,జాతీయ విద్యా విధానం 2020 పై ఆచార్య భుజంగ రెడ్డి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, తెలుగు సాహిత్యం బోధన పద్ధతులు పై డా వెల్దండి శ్రీధర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి‌ఓ ఆర్ట్స్ డీన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, తెలుగు శాఖ అధ్యక్షులు డా. కె. అరుణప్రియ, తెలుగు శాఖ అధ్యాపకులు డా. ఆనంద్, డా సత్యనారాయణ రెడ్డి, అనిత కుమారి, జి నరసింహ, డా కృష్ణ కౌండిన్య, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

బీసీల పట్ల ప్రభుత్వం చిన్నచూపు

బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

బీసీలను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు తక్షణమే దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన నాగేశ్వర్‌రావుయాదవ్, ఎర్రబెల్లి దుర్గయ్య, దొనేటి శేఖర్, సందెనబోయిన జయమ్మ జానపాటి రవి, సావిత్రి, సుధాకర్, పోలగాని శంకర్‌గౌడ్, అశోక్, నక్క నాగరాజు, రవి, శ్రీనివాస్, లక్ష్మణ్, సందీప్, రాంబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

' ప్రచార ఆర్భాటం తప్ప హామీల అమలు శూన్యం'

నవతెలంగాణ-చండూరు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఏదో చేస్తున్నట్టు ప్రచార ఆర్భాటాలు తప్ప ఎన్నికల హామీలు నెరవేర్చడంలో శూన్యమని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి అన్నెపర్తి యాదగిరి విమర్శించారు. సోమవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు భరోసా ఏడాదికి 15వేలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు 12వేలకు కుదించడం సిగ్గుచేటన్నారు. మహిళలకు 2500, పెన్షన్ 4వేలు, వివాహం చేసుకునే ఆడపడుచులకు లక్ష రూపాయలు, తులం బంగారం అంటూ మోసపూరిత హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను వంచించారని విమర్శించారు. గ్యారంటీలు ఎన్నికల హామీలు నెరవేర్చకుండా, ఇప్పుడు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం హడావిడి చేస్తూ మళ్ళీ ప్రజలను మోసం చేయడానికి సిద్ధమవుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని కొత్తలూరు గ్రామ పంచాయతీ పరిధిలోని తమడపల్లి గ్రామానికి చెందిన జక్కలి చిన్నయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.సోమవారం దశదిన కర్మకు కొత్తలూరు ఆటో డ్రైవర్ యూనియన్ సంఘం ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, వంట సామగ్రి, రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులను ఆటో యూనియన్ అధ్యక్షులు రావుల పాటి శంకర్, ఉపాధ్యక్షులు జానపాటి కొండల్ పరామర్శించారు. ఈ కార్యక్రమం లో ఆటోయూనిన్ కార్యదర్శి కమ్మంపాటి సత్యం, కోశాధికారీ జిల్లా కోటేష్, సభ్యులు పసుల రవి, కుక్క సైదులు, సింగారం ప్రశాంత్, కట్ట మహేష్, దోరేపల్లి నవీన్, రావులపాటి రాంబాబు, రావులపాటి మధు పాల్గొన్నారు.

పశువుల అక్రమ రవాణా కేసు నమోదు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల శివారులో పొనుగోడు క్రాస్ రోడ్డు వద్ద అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న వాహనాలను సోమవారం ఎస్సై చలికంటి నరేష్ పట్టుకున్నారు. సూర్యాపేట వైపు నుంచి గరిడేపల్లికి వస్తున్న పశువుల వాహనాలను అనుమానంతో వాటిని ఆపి విచారించడంతో ఎలాంటి పత్రాలు లేకుండా పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చలి కంటి నరేష్ తెలిపారు. పశువులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పల్నాడు జిల్లా గురజాల సంతకు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా పశువుల్ని తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసిన సీపీఐ జిల్లా నేతలు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

డిండి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ 1800 కోట్లు కేటాయించి ఏదుల నుండి నీరు తీసుకొనుటకు ఆమోదం తెలిపినందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లను సోమవారం సీపీఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి , జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి ,మాజీ శాసనసభ్యులు వి.యాదగిరిరావు , ఎంపీ కుందూరు రఘువీరారెడ్డి ,దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయకుతో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఫ్లోరైడ్ శాశ్వత పరిష్కారానికి సాగునీరు ఏకైక మార్గమన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టు ఎస్ఎల్బీసీ డిండి ఎత్తిపోతల పథకం మీద ప్రత్యేక. శ్రద్ధ పెట్టిందని పేర్కొన్నారు.

వివేకానంద యువజన మండలి నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్


మండలంలోని చందుపట్ల గ్రామ వివేకానంద యువజన మండలి నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షునిగా కొల్లు వివేక్, ఉపాధ్యక్షునిగా పుట్ట రాజు, ప్రధాన కార్యదర్శిగా బుడిగె మహేశ్, కార్యదర్శులుగా చౌగొని రాజశేఖర్, కొప్పు చిన్న సందీప్, క్లబ్ ఇన్‌చార్జ్‌గా కొల్లు మణికంఠ, కోశాధికారిగా నర్సింగ్ లక్ష్మీనారాయణ, గౌరవ సలహాదారులుగా బెజవాడ లక్ష్మీనారాయణ, కోటగిరి రాధా కృష్ణ, పుట్ట జాని, పుట్ట సందీప్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో యువజన మండలి మాజీ అధ్యక్షులు కొప్పు సతీష్, పుట్ట సాయి, కొల్లు సైదులు, బెజవాడ నరేశ్, బుడిగె సోమేశ్వర్, మునుగోటి నవీన్, యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

నవతెలంగాణ-మద్దిరాల

వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని ఎస్సై వీరన్న తెలిపారు. రహదారి భద్రత వారోత్సవాలు భాగంగా మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 2025 ను రోడ్ సేఫ్టీ నెలగా ప్రకటించడం జరిగింది అని అందులో భాగంగా జిల్లా ఎస్ పి సంప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ రూల్స్ గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ , ఇంచార్జ్ ఎంఈఓ వెంకటనారాయణ, హెడ్ కానిస్టేబుల్ శ్రీను , సిబ్బంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితులకు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో ఇద్దరు బాధిత కుటుంబాలకు సోమవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకాయల సైదులు చెక్కులను పంపిణీ చేశారు. గ్రామంలోని పోలంపల్లి ఆదెమ్మ నిమ్మరబోయిన దుర్గ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. బాధితులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో మంత్రి క్యాంప్ కార్యాలయంలో చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా పక్కన బాధితులు దుర్గకు 17,500, పోలంపల్లి ఆదెమ్మకు 55 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు కాగా సంబంధిత చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బాల్దురి అంజయ్య ముత్తినేని సురేష్, ముత్తినేని సోమయ్య, కాట్రేవుల వెంకటేశ్వర్లు, గురుస్వామి, గుండు వెంకన్న, రేఖ వెంకట నరసయ్య, తవిడబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

95 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా

- తహసీల్దార్
- నవతెలంగాణ కథనంపై విచారణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణం పరిధిలో సుమారు సుమారు 95 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని గుర్తించామని తహసీల్దార్ ఎన్ హరిబాబు తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 112 ఎకరాల్లో 15 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. సర్వే నంబర్ 5లోని అసైన్డ్ భూమిని కొంత మంది ఆక్రమించారన్న ఆరోపణలపై విచారణ చేస్తున్నామన్నారు. సర్వే నిర్వహించనున్నట్టు తెలిపారు. అదేవిధంగా కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిలో ఇళ్లు, దుకాణాలు కోల్పోయే నిర్వాసితులను గుర్తించాలని సిబ్బందిని కోరినట్టు తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ కల్పన, ఆర్ఐలు టీ రామకృష్ణ, సత్య నారాయణలున్నారు.

ఆత్మరక్షణ కోసం తైక్వాండో దోహదం

- ఎస్సై శోభన్ బాబు

నవతెలంగాణ-నాంపల్లి



తైక్వాండో నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు ఆత్మరక్షణతో పాటు, శారీరక దృఢత్వానికి దోహదపడుతుందని ఎస్సై శోభన్ బాబు అన్నారు. ఈ నెల 5వ తేదీ ఆదివారం ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు భువనగిరిలో జరిగాయి. ఈ పోటీలలో మండల కేంద్రానికి చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, పథకాలను సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థుల్లో కె. విగ్నేష్ ఐదవ తరగతి బంగారు పతకం, కె వర్షిత ఆరో తరగతి, ఎం. అర్జున్ మూడవ తరగతి, ఎం.ఓలీవ్ శ్రేష్ట ఆరవ తరగతి, ఎస్కే. ఆఫ్రిద్ 5వ తరగతి సిల్వర్ మెడల్స్ ను, వి. సాత్విక ఆరో తరగతి, ఎం మణికంఠ 5వ తరగతి, జి. ప్రణవ్ ఆరో తరగతి, ఎస్కే. అజ్మల్ ఆరో తరగతి, పి.అకిర నందన్ ఆరో తరగతి, ఎస్. వర్షిత ఆరో తరగతి, వి. శ్రీమాన్ 4వ తరగతి, కె.యాదగిరి మూడో తరగతి, జె. సుశాంత్ మూడో తరగతి విద్యార్థులు వున్నారు. పథకాలను సాధించిన విద్యార్థులకు సోమవారం ఎస్సై శోభన్ బాబు మెడల్స్ ను, సర్టిఫికెట్స్ లను అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, రామేశ్వరి, ట్రైనర్ రమేష్, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కృషి హర్షణీయం



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు సాగునీరు అందించేందుకు నిర్మించతలపెట్టిన డిండి ప్రాజెక్టు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బంధువుల బాలకృష్ణ అన్నారు.ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కృషి ఫలితంగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.ఆరు నెలల క్రితం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి డిండిలో నీటిపారుదల అధికారుల సమావేశం పెట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు.ఎత్తిపోతల పథకానికి రూ.1788 కోట్లతో ఏదుళ్ల రిజర్వాయర్ నుండి నీటిని తరలించే అలైన్మెంట్ రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించడం చారిత్రాత్మకమైన నిర్ణయమన్నారు.దీంతో ఈ ప్రాంత ప్రజల, రైతంగా చిరకాల కోరికలు నెరవేరు తాయన్నారు. అధికారులు నిర్ణీత కాల వ్యవధిలో డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి ప్రజలకు, రైతాంగానికి అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సతీష్, చంద్రారెడ్డి, రత్తుపల్లి యాదయ్య, చిలుకూరి శ్రీనివాస్, కురిమీద గోపాల్, జక్కుల శ్రీశైలం, జక్కుల యాదయ్య, మహేశ్వరం విగ్నేశ్వర్, మందుగుల దానయ్య, సురకంటి జనార్దన్‌రెడ్డి, రాసమల గాలయ్య, చిలువేరు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

చెస్‌లో నోబెల్ వరల్డ్ రికార్డు సాధించిన బిందుశ్రీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని ఐఎంఏ భవనంలో సోమవారం నోబెల్ వరల్డ్ అనుమతితో అంతర్జాతీయ చెస్ క్రీడా కారుడు న్యాయ నిర్ణేతగా అరవింద్ విచ్చేసి, 2 నిమిషాల టార్గెట్ 50 పజిల్స్ లో చెక్ మెట్ చెస్ పోటీ నిర్వహించగా ఏడేళ్ల చిన్నారి బిందుశ్రీ కేవలం ఒక నిమిషం 49 సెకండ్లలో.. 50 పజిల్స్ లో చెక్ మెట్ పెట్టి నోబెల్ వరల్డ్ రికార్డు సాధించి ప్రపంచ రికార్డు ను సృష్టించింది. ఈ చెస్ పోటీని ఇంటర్నేషనల్ చెస్ కీడాకారుడు న్యాయ నిర్ణేతగా అరవింద్ సమక్షంలో వీడియో రికార్డ్ చేసి మెయిల్ ద్వారా నోబెల్ వరల్డ్ రికార్డుకు పంపించనున్నట్లు ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ తెలిపారు. నోబెల్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన బిందుశ్రీకు మిర్యాలగూడ ఐ ఎం ఏ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికేట్ బహుమతిని అందజేశారు. బిందుశ్రీకు లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మెన్ మా శెట్టి శ్రీనివాస్ (డైమండ్) రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, వనిత క్లబ్ డైమండ్ అధ్యక్షురాలు మా శెట్టి గీత, కార్యదర్శి సేవిత ఉప్పల శ్రీనివాస్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోల సైదులు ముదిరాజ్, పట్టణ ప్రముఖులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల నాయకులు, క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

ఆర్థికంగా బలోపేతం కావాలి :ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా దుర్గాదేవి క్యాంటీన్ ను ఆయన ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు సొంత వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కేందుకు ప్రభుత్వం ఈ పథకం తీసుకొచ్చిందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



కార్యక్రమంలో కమిషనర్ నుండి యూసుఫ్ స్థానిక కౌన్సిలర్ అమృత సత్యం కాంగ్రెస్ నాయకులు నూకుల వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.